ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
ఆదివారం 29 డిసెంబరు 2024 | 5







పరశురాముడిగా..



రాక్షసి వధ చేస్తున్నట్టుగా చిన్నారుల ప్రదర్శన

చిన్నారుల క్రియోత్సాహం!




ఎంట్రీ వద్ద పేర్లు నమోదు

చిన్నారులా మజాకానా.. అలరించారు.. ఆకట్టుకున్నారు.. చూపరులకు కనువిందు చేశారు.. ఎవరికి వారు ఉత్సాహంగా ఉల్లాసంగా కనిపించారు.. ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు పోటీపడ్డారు. తమకు అప్పగించిన టాస్క్‌ను పూర్తి చేశారు.. శెహబాష్ అనిపించుకున్నారు.. కాకినాడ జేఎన్‌టీయూకేలో శనివారం జరిగిన 11వ రాష్ట్రస్థాయి క్రియ పండుగ ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది.. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 8,500 మంది విద్యార్థులు హాజరై సందడి చేశారు. - వివరాలు 6లో



భేతాళుడి గెటప్



పుష్ప

శ్రీకృష్ణుడి చుట్టూ గోపికల వేషధారణల్లో సాంస్కృతిక ప్రదర్శన

మరో 48 గంటల్లో 2024 చరిత్రలో కలిసిపోతోంది.. మళ్లీ కొత్త ఏడాదిలో కొంగొత్తగా అడుగుపెట్టబోతున్నాం.. మరి 2024 మిగిల్చిన జ్ఞాపకాలేంటి.. విషాదాలేంటి అని ఒకసారి చూస్తే.. వైసీపీ ఉన్నంత వరకూ ఒక లెక్క. కూటమి వచ్చిన తరువాత మరో లెక్క అనేలా ఉంది పరిస్థితి.. తూర్పు వ్యవసాయాధారిత జిల్లా.. ఇక్కడ ఆనందమైనా.. బాధయినా పంటతోనే ముడిపడి ఉంటుంది.. ఎందుకంటే జిల్లాలో వరి సాగు విస్తీర్ణమే అధికం.. ఆ సాగు బాగుగా ఉంటే ఆనందమే.. అయితే ఆరంభంలో మాత్రం వైసీపీ రైతులకు చుక్కలు చూపించింది. జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టంతో బకాయిలు చెల్లించి అన్నదాతను ఆదుకుంది.. ఖరీఫ్ సీజన్‌లో అయితే 48 గంటల్లోనే ధాన్యం సొమ్ములు చెల్లించి శెహభాష్ అనిపించుకుంది.. కోనసీమ అంటే గుర్తొచ్చేది కొబ్బరి పంట.. ఈ ఏడాది కొబ్బరి కాయ రూ.18లు పలికి రికార్డు సృష్టించింది.. ఇక ఖోఖో అయితే వెయ్యి దాటేసింది.. పొగాకు బంగారంగా మారిపోయింది.. నిమ్మకాయ సీజన్‌తో సంబంధం లేకుండా ధర నిలకడగా ఉండిపోయింది. మొత్తంగా చూస్తే ఈ ఏడాది రైతులకు కలిసొచ్చింది.. - (అమలాపురం/రాజమహేంద్రవరం, ఆంధ్రజ్యోతి)

రివ్యూ ఆంధ్రజ్యోతి Review 2024



సాగు..బాగు!

- అన్నదాతకు కలిసొచ్చిన కాలం
- కూటమి రాకతో తీరిన వర్రీ
- ఉద్యాన పంటల ధరల రికార్డు
- అడపాదడపా తుఫాన్‌లు
- ముంచెత్తిన ఏలేరు

ఈ ఏడాది వ్యవసాయం ఉగాది పచ్చడిలా ఉంది..అంతగా నష్టాలు లేవు.. అలాగని లాభాలు లేవు.. కాస్త తీపి.. కాస్త చేదు.. కాస్త కారం.. ఇలా షడ్రుచులు కనిపించాయి.సాగు బాగుందా అంటే బాగుంది అంతే. గతేడాదికంటే కాస్త బెటర్ అని ఖచ్చితంగా చెప్పవచ్చు.ఎందుకంటే ఈ ఏడాది వరి వర్రీ తీరి పోయింది.ప్రభుత్వం మారిందో లేదో.. అలా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన 48 గంటల్లోనే సొమ్ములు జమయ్యాయి..రబీ సీజన్ డబ్బులైతే ఇంకా పడ్డా యో లేవో కూడా తెలియదు.ఎందుకంటే ఆ సీజన్ జగన్ ప్రభుత్వంలో అన్నదాతలు పంట డబ్బులకు అష్టకష్టాలు పడ్డారు.ఇక నిమ్మ,కొబ్బరి, పొగాకు, మొక్కజొన్న తదితర ప్రధాన పంటలైతే దిగుబడి తగ్గడంతో ధరలు అమాంతం పెరిగిపోయాయి. దీంతో రైతు కాస్త ఊపిరి పీల్చుకున్నాడు.

2.42 లక్షల హెక్టార్లలో సాగు..

ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు రైతులను వెంటాడినా రైతులు గట్టెక్కారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సాగువిస్తీర్ణం 2.42 లక్షల హెక్టార్లు ఉంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో గత వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం విధించిన సవాలక్ష నిబంధనల మధ్య ధాన్యం విక్రయాలు చేపట్టినా రైతులకు ధాన్యం బకాయిలను సకాలంలో చెల్లించలేదు. దీంతో రైతులు ఉద్యమ బాట పట్టారు.మేలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో వైసీపీ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో చెల్లించి ఆదుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆ తరువాత చంద్రబాబు ప్రభుత్వంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ధాన్యాన్ని సివిల్ సప్లయిస్‌కు విక్రయించిన రైతులకు 48 గంటల్లోనే బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ కావడంతో అన్నదాతల ఆనందానికి అవధుల్లేవు. ధాన్యానికి క్వింటాకు రూ.117 మద్దతు ధర కేంద్రం పెంచింది.

ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతను వదల్లేదు. వరదలు, భారీ వర్షాలు, తుఫాన్ల వంటి విపత్తుల వల్ల పంటలను నష్టపోయారు. వరితో పాటు వివిధ రకాల ఉద్యాన, మెట్ట పంటలకు నష్టం వాటిల్లింది. సెప్టెంబరులో సంభవించిన ఏలేరు అకాల వరద వల్ల కాకినాడ జిల్లాలో 14 మండలాల్లో 14,425 హెక్టార్లలో రూ.36 కోట్లు విలువైన పంటలకు నష్టం వాటిల్లింది. సుమారు 26 వేల మంది రైతులకు నష్టం సంభవించింది. అక్టోబరులో అకాల వర్షాలతో కాకినాడ జిల్లాలో 110 హెక్టార్లు, డిసెంబరులో వచ్చిన ఫెంగల్ తుఫాన్ వల్ల 65 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది. కోనసీమ జిల్లాలో 538 హెక్టార్లలో వరి పంట ముంపు బారిన పడింది. 1926 హెక్టార్లలో ఉద్యానపంటలకు నష్టం కలిగింది. ఆగస్టులో సంభవించిన గోదావరి వరదల వల్ల కోనసీమ జిల్లాకు నష్టం కలిగింది.తూర్పుగోదావరి జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉంది.

కొబ్బరి ధర రికార్డు

ఇతర రాష్ట్రాల్లో కొబ్బరి దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండడంతో కొబ్బరి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి.ఈ ఏడాది ప్రారంభంలో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.8 వేలు ఉంది. మార్చి నెలలో కోనసీమ ప్రాంతం అంబాజీపేటలో నాఫెడ్ కేంద్రాన్ని ప్రారంభించడంతో కొబ్బరి మార్కెట్ పుంజుకుంది. అప్పటి నుంచి పచ్చికొబ్బరికాయ రూ.10 నుంచి రూ.18 వరకూ గరిష్ఠంగా పెరిగింది. కార్తీకమాసం తరువాత కొబ్బరి కాయ రూ.12లకు పడిపోయింది. గత రెండు రోజుల నుంచి పచ్చికొబ్బరికాయల ధర రూ.15ల వద్ద కొనసాగుతుంది.2025 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించింది.

ముంచెత్తిన..ఏలేరు



పెద్దాపురంలో ఏలేరు కాలువ ఉధృతి పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు (ఫైల్)

నిమ్మ పంట పండింది!



దేవరపల్లి/రాజానగరం : నిమ్మకాయలు ధరలు ఈ ఏడాది ఆరంభం నుంచి తగ్గేదేలే అన్నట్టు రైతులకు కాసులు కురిపించాయి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు కిలో ధర రూ.24 నుంచి రూ.45లకు ఎగబాకింది.మార్చి, ఏప్రిల్,మేలో కిలో రూ.55 - రూ.60 వరకు పెరుగుతూ వచ్చింది. జూన్, జూలై కిలో రూ.20 - రూ.35 వరకు కొంత వరకు తగ్గింది. ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు రూ.30 - రూ.45 వరకు ధర నిలకడగా ఉంది. వర్షాకాలంలో అధిక వర్షపాతం వల్ల దిగుబడి తగ్గింది.ఈ ఏడాది సీజన్ అన్ సీజన్ అనే తేడా లేకుండా అన్ని రోజుల్లోనూ ధర పలికింది.



కోకో.. పరుగే..పరుగు

పెరవలి/సామర్లకోట : ఈ ఏడాది కోకో గింజల ధర కేక పెట్టింది.గతంలో ఎన్నడూ లేని విధంగా క్రమక్రమంగా రేటు పెరుగుతూ ఒక వెయ్యి 50 రూపాయలు గింజల రేటు పెరగడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. గతేడాది కేజీ గింజల ధర రూ.240 మాత్రమే పలికింది. సుమారు పదేళ్ల కిందట కేజీ గింజల ధర వంద రూపాయల్లోపు మాత్రమే ఉండేది. ఆ రేటు క్రమ క్రమంగా పెరుగుతూ గతేడాది అధిక ధర రూ.240 పలికింది.ఈ సంవత్సరం రూ.300 నుంచి రూ.800ల వరకూ అత్యధిక ధర రూ.1050 పలకడంలో ఎక్కువ మంది రైతుల కోకో వైపు మొగ్గు చూపుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 58 వేల ఎకరాల్లో పామాయిల్ సాగవుతుంది. పామాయిల్ టన్నుకు రూ.20,245 చొప్పున ధర చెల్లిస్తుండడంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.



పొగాకు..బంగారం

గోపాలపురం : ఈ ఏడాది పొగాకు బంగారమైంది. పొగాకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కిలో పొగాకు రికార్డు ధర పలికింది.గతంలో కిలో పొగాకు ధర రూ.200లు పలికితే చాలనుకునే రైతులు ఈ ఏడాది కిలో రూ.400లు ధర పలకడంతో ఎగిరి గంతేశారు. దీంతో పొగాకు సాగు విస్తీర్ణం రెట్టింపయ్యింది. గ్రేడ్ -1 పొగాకు క్వింటా ధర రూ.40 వేలు పలకడంతో 2024 రైతులకు తీపి జ్ఞాపకంగా మిగిలింది.

జీడిపప్పు అధరహో

నల్లజర్ల : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో జీడిమామిడి సాగు ఎక్కువ విస్తీర్ణంలో ఉంది.జీడిమామిడి దిగుబడి తగ్గి డిమాండ్ ఎక్కువ ఉండడంతో ధరలు పెరిగాయి.రైతుల వద్ద నుంచి జీడిగింజల సేకరణ పూర్తయ్యాక జీడిపప్పు రేటు పెరగడం కొసమెరుపు.జీడిపప్పు ధర మార్చి నెలలో కిలో రూ.550 ఉండగా అక్టోబరు నెలలో ఏకంగా కిలో రూ.800 చేరింది. నవంబరు నెలలో కిలో రూ20 తగ్గి ప్రస్తుతం కిలో రూ.780 వద్ద స్థిరపడింది. జిల్లాలో సాగు విస్తీర్ణం ఉన్నా ధరలు మాత్రం ఆకాశం వైపే చూస్తున్నాయి.

స్వామికి అన్నాభిషేకం..



దేవరపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసం సందర్భంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నాభిషేకం చేశారు. స్వామి రూపులో పులిహోర.. స్వీట్లు.. తదితర రకాలు అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గోవింద గోవిందా అంటూ భక్తులు కొలిచారు. స్వామివారికి ఆలయ అర్చకుడు కేశవాచార్యులు, దుర్గాప్రసాద్ ఆచార్యులు తిరుప్పావడ సేవ నిర్వహించారు.శనిత్రయోదశి కావడంతో శనివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామి దర్శనానికి తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
H.O : విశాఖపట్నం, RO : పాలకొల్లు, రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 0883-2426222

స్వాధీనత ప్రకటన [Rule 8(1)] (స్థిరాస్తి కొరకు) APPENDIX IV

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద **కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లో రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.31.07.2024 నాటికి రూ.5,90,590/- (అక్షరాల ఐదు లక్షల తొంభై వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తేది.01.08.2024** నుండి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : 1) **శ్రీమతి గుమ్మడి అదిలక్ష్మి, భర్త. గుమ్మడి త్రిమూర్తులు,** డి.నెం. 122-3-593, మిలటరీ కాలనీ, కాతేరు, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పు గోదావరి జిల్లా-533105. 2) **శ్రీ గుమ్మడి రామకృష్ణ, తండ్రి. గుమ్మడి త్రిమూర్తులు,** డి.నెం. 122-3-593, మిలటరీ కాలనీ, కాతేరు, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పు గోదావరి జిల్లా-533105. తనఖాదారు'లు / హామీదారు'లు : 3) **శ్రీ రెడ్డి రామ్ కుమార్, తండ్రి. సూర్య రావు,** డి.నెం.18-11-3/2, రామచంద్ర రావు పేట, రాజమండ్రి అర్బన్, తూర్పు గోదావరి జిల్లా-533101. 4) **శ్రీ గూబల కోటయ్య, తండ్రి. వెంకట రావు,** డి.నెం.20-1-8, రామచంద్ర రావు పేట, రాజమండ్రి అర్బన్, తూర్పు గోదావరి జిల్లా-533101 వార్లను కోరుతూ **తేది.17.10.2024** న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.23.12.2024** న దిగువ వివరించిన ఆస్తిపై స్వాధీనత తీసుకొన్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.31.07.2024 నాటికి రూ.5,90,590/- (అక్షరాల ఐదు లక్షల తొంభై వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తేది.01.08.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) **కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

(ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 (8) లోని నిబంధనలు గమనించవలెను)

స్థిరాస్తి వివరములు

ఆస్తి యజమాని పేరు : శ్రీమతి గుమ్మడి అదిలక్ష్మి, భర్త. గుమ్మడి త్రిమూర్తులు.

షెడ్యూల్ : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, కాతేరు గ్రామం యొక్క ఆర్.ఎస్.నెం.243/1 లోని లే-అవుట్ యొక్క ప్లాట్ నెం.30 ప్రకారం విస్తీర్ణం 136 చ॥గ॥లులోని దక్షిణం వైపున విస్తీర్ణం 71.10 చ॥గ॥లులోని డి.నెం.122-3-593 తో గ్రౌండ్ & 1వ అంతస్తులతో ఉన్న ఆర్‌సిసి రూఫ్ భవనం. హద్దులు : **తూర్పు** : ఎస్. లక్ష్మి గారికి చెందిన ప్లాట్ నెం.37 తో ఉన్న ఇల్లు - 17.9 అ॥లు, **దక్షిణం** : ఎస్. రాజు గారికి చెందిన ప్లాట్ నెం.31 తో ఉన్న ఇల్లు - 36.8 అ॥లు, **పడమర** : రోడ్డు - 17.2 అ॥లు, **ఉత్తరం** : అదే ప్లాట్‌లోని పంపాన సరస్వతి గారికి చెందిన మిగిలిన ఆస్తి - 36.8 అ॥లు.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 71.10 చ॥గ॥లులోని భవనం ఎలక్ట్రికల్ సర్వీస్, అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు.

సం/- అధీకృత అధికారి
కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా
తేది : 23.12.2024
స్థలం : రాజమండ్రి



కొవ్వూరు జగనన్న కాలనీ పరిశీలనలో కలెక్టర్ ప్రశాంతి

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

కొవ్వూరు జగనన్న కాలనీలో కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్ర జ్యోతి) : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. కొవ్వూరు జగనన్నకాలనీ లేఅవుట్ 2లో ఇంటి నిర్మాణాలు, మౌలిక సదుపాయాలను శనివారం పరిశీలించి మాట్లాడారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక చేయూతను ఇవ్వడంతో పాటు డ్వాక్రా మహిళలకు అదనపు రుణాలు అందిస్తుందన్నారు. ఆమె వెంట కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ, కెఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కరరెడ్డి, తహశీల్దార్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రేపు అమరావతిలో రెవెన్యూ సదస్సు

రాజమహేంద్రవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) :రెవెన్యూ విభాగంలో పౌరసేవల ప్రగతిపై సోమవారం అమరావతిలో జరిగే రెవెన్యూ ప్రాంతీయ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తారని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జేసీ ఎస్.చిన్నరాముడు,డీఆర్వో టి. సీతారామ మూర్తి, కలెక్టరేట్ ఏవో ఎం.ఆలీలతో సమీక్షించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీలను పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సీఎం,డిప్యూటీసీఎం,మంత్రులు, ఉన్నత స్థాయి అధికారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలన్నారు.

పండ్ల తోటల సాగు పెంచుతాం 7

SANTOOR
సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN

తూర్పుగోదావరి జిల్లా ముగ్గుల పోటీల స్పాన్సర్



శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) గారు
రాజమండ్రి సిటీ శాసనసభ్యులు
భవానీ చారిటబుల్ ట్రస్ట్
రాజమహేంద్రవరం

అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి.
రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.

ముగ్గుల పోటీలు జరిగే ప్రదేశం:
శ్రీ షిర్డీసాయి విద్యానికేతన్
ఆల్ బ్యాంక్ కాలనీ, నియర్ మోరంపూడి జంక్షన్
కాంటాక్ట్ నెం: 9985411248

పోటీలు జరిగే తేదీ: జనవరి 4 (శనివారం)
సమయం: ఉ. 10గంటల నుంచి

నిబంధనలు - ■ మహిళలు మాత్రమే పాల్గొనాలి ■ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి ■ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి ■ ముగ్గు, రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి ■ ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు.

మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-

యవ్వనపు చర్మ రహస్యం



Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా
ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
SCAN & BUY
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడతలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారంభంలో మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రియ వ్యవసాయం ✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148





రేపటి సైనికుల కోసం..

సైనిక్ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆంధ్రజ్యోతి/తుని రూరల్:

మీ పిల్లలు.. రేపటి దేశ రక్షకులు కావాలనుకుంటున్నారా..? అయితే దేశభక్తిని చాటుకునేందుకు మీకు ఇది చక్కటి అవకాశం. సైన్యంలో చేరికకు పటిష్ట పునాది లాంటిది కూడా.. దేశవ్యాప్తంగా సైనిక్ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నారు. దీనికి గాను ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నారు. దీనికి వచ్చేనెల 13వతేదీ దరఖాస్తుకు తుది గడువుగా ఉంది. ఇంకెందుకు ఆలస్యం.. ఇందులో చేరికకు అర్హతలు.. అవకాశాల గురించి తెలుసుకుందాం..

- దేశభక్తిని చాటుకునేందుకు చక్కటి అవకాశం
- సైన్యంలో చేరికకు పటిష్ట పునాది
- ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశం పొందేందుకు అవకాశం
- వచ్చేనెల 13వతేదీ దరఖాస్తుకు తుది గడువు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అర్హత పరీక్ష

దేశభక్తిని చాటుకోవాలనే విద్యార్థులకు సైనిక్ పాఠశాలలు చక్కటి అవకాశం కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 2025-26 ఏడాదిలో ఆరు, తొమ్మిదో తరగతుల్లో సైనిక్ పాఠశాలల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. దేశరక్షణలో భాగంగా త్రివిధ దళాలకు అవసరమైన సైనిక అధికారులను తయారు చేయాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సైనిక్ పాఠశాలలను ప్రారంభించారు. వీటికి సంబంధించిన ప్రవేశ పరీక్షలను ప్రస్తుతం ఎన్‌టీఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహిస్తోంది. సైనిక్ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి బాలబాలికలు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశం పొందడానికి బాలురు మాత్రమే అర్హులు. ఇందులో సీటు పొందడానికి ఎన్‌టీఏ నిర్వహించే ప్రవేశ పరీక్ష, వైద్యపరీక్షల్లో అర్హత సాధించాలి. ఇక్కడ ఇంటర్మీడియట్ వరకు విద్యను కొనసాగించొచ్చు.

రిజర్వేషన్లు

ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7.5శాతం, రక్షణ శాఖలో పనిచేస్తున్న వారు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు 25శాతం సీట్లు కేటాయిస్తారు. ఆరో తరగతిలో 80 సీట్లు, తొమ్మిదో తరగతిలో 20 సీట్లకు విద్యార్థులను ఎంపిక చేస్తారు. జనన, కుల, నివాస, ధ్రువపత్రాలతోపాటు సైనిక ఉద్యోగుల పిల్లలకు సర్వీసు ధ్రువపత్రం, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు పీపీఓను అప్‌లోడ్ చేయాలి.

అర్హతలు

సైనిక్ పాఠశాలలో ప్రవేశానికి ఆరో తరగతిలో చేరాలనుకునే విద్యార్థులు 10 నుంచి 12ఏళ్ల(2013, ఏప్రిల్ 1 నుంచి 2015, మార్చి 31) మధ్య జన్మించి ఉండాలి. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదో తరగతి చదువుతుండాలి. తొమ్మిదో తరగతిలో ప్రవేశానికి 13నుంచి 15ఏళ్ల వయస్సు కలిగి ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి చదువుతూ(2010, ఏప్రిల్ 1 నుంచి 2012, మార్చి 31) లోపు జన్మించి ఉండాలి.

పరీక్షా విధానం

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించే ప్రవేశ పరీక్ష పూర్తిగా రాత విధానం(ఓఎంఆర్ సీట్స్)లో ఉంటుంది. ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు రెండున్నర గంటలు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు 3గంటల పరీక్ష సమయం. ఆరో తరగతి పరీక్ష గుర్తింపు పొందిన అన్ని ప్రాంతీయ భాషల్లో, తొమ్మిదో తరగతికి ఆంగ్లంలో ఉంటుంది.

సౌకర్యాలు..

సైనిక్ పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు ఆరునుంచి ఇంటర్ వరకు విద్య, వసతితోపాటు, ఎన్‌సీసీ, యోగా, చిత్రలేఖనం, సంగీతం, ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఈత, గుర్రపు స్వారీ తదితర సహ పాఠ్య కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తారు. మొదటి ఏడాది రూ.1.10 లక్షల ఫీజుగా చెల్లించాలి. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 50శాతం విద్యార్థులకు రక్షణశాఖ నుంచి రూ.53వేల చొప్పున ఉపకార వేతనం అందుతుంది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పొందొచ్చు. సైనిక్ పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష(ఎన్‌డీఏ) నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే పుణేలో రెండేళ్ల శిక్షణ ఇస్తారు. ప్రతిభ ఆధారంగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో అధికారులుగా నియమిస్తారు.



సిలబస్ ఆరో తరగతి

300 మార్కులకు పరీక్ష ఉంటుంది. గణితం 150 మార్కులకు, జనరల్ నాలెడ్జ్ 50 మార్కులకు, భాషా సామర్థ్యం 50 మార్కులకు, జనరల్ ఇంటెలిజెన్స్ 50 మార్కులకు ఉంటుంది. పరీక్ష సమయం 150 నిమిషాలు(2.30 గంటలు) అభ్యర్థులు ప్రతి విభాగంలో కనీసం 25శాతం మార్కులు తప్పనిసరిగా సాధించాలి. అన్ని సబ్జెక్టులు కలిపి 40 శాతం మార్కులు రావాలి.



మనకి కోరుకొండ సైనిక్ స్కూల్

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 33 సైనిక్ పాఠశాలలు ఉండగా ఏపీ, తెలంగాణలకు కలిపి మన రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో కోరుకొండ సైనిక్ స్కూల్ ఉంది. దాని వెబ్‌సైట్ www.sainikschoolkorukonda.org లో అక్కడి శిక్షణకు సంబంధించి పూర్తి వివరాలు లభ్యమవుతాయి.

దరఖాస్తు చేయండిలా..

www.aissee.nta.nic.in వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలి. ధ్రువపత్రాలను, విద్యార్థి ఫొటో, సంతకం అప్‌లోడ్ చేయాలి. జనరల్, ఓబీసీ, డిఫెన్స్ కేటగిరీ అభ్యర్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీలు రూ.650 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలి. దరఖాస్తులు ఈనెల 24నుంచి స్వీకరిస్తుండగా వచ్చేనెల 13వ తేదీ సాయంత్రం 5గంటల వరకు చేసుకునే అవకాశం కల్పించారు. జనవరి 14వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు ఫీజు కట్టేందుకు గడువు ఇచ్చారు. నమోదు చేసుకున్న ఫోన్ నెంబరుకు సంక్షిప్త సందేశాన్ని పంపిస్తారు. ఆన్‌లైన్‌లో పంపిన విద్యార్థుల దరఖాస్తును ప్రింట్ తీసుకుని భద్రపరచుకోవాలి. పరీక్ష ఎప్పుడు నిర్వహించేది ఎన్‌టీఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) త్వరలో ప్రకటిస్తుంది.

సిలబస్ తొమ్మిదో తరగతి

400 మార్కులకు పరీక్ష ఉంటుంది. దీనిలో గణితం 200 మార్కులకు, సామాన్యశాస్త్రం 50 మార్కులు, ఆంగ్లంలో 50 మార్కులకు, సాంఘికశాస్త్రం 50, ఇంటెలిజెన్స్ 50 మార్కులకు సంబంధించి ఉంటుంది. పరీక్ష సమయం 180 నిమిషాలు(3గంటలు). అభ్యర్థులు ప్రతి విభాగంలో కనీసం 25శాతం మార్కులు సాధించాలి. అన్ని సబ్జెక్టులు కలిపి 40 శాతం మార్కులు రావాలి. రాత పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు 1:3 నిష్పత్తిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.


ఘటోత్కచుడి వేషధారణలో..


శక్తి వేషధారణలో రాక్షస సంహారం చేస్తున్న అమ్మవారిగా..


సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలో విద్యార్థులు


భరతమాత.. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో..


వేంకటేశ్వరస్వామి వేషంలో..

ఉత్సాహభరితంగా 'క్రియ'

- జేఎన్‌టీయూకేలో 11వ రాష్ట్రస్థాయి క్రియ పండుగ
- ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారుల పండగ
- వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు
- ఏపీ, తెలంగాణా నుంచి తరలివచ్చిన 8,500 విద్యార్థులు
- ముఖ్యఅతిథిగా హాజరైన జేపీ

సర్పవరంజంక్షన్,డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): వారంతా భావి భారతపౌరులు. తరగతిగదిలో గడిపే విద్యార్థులంతా ఉత్సాహంగా.. సాంస్కృతిక, క్విజ్, వ్యాసరచన, వేషాలు, నాటిక, నాటక పోటీల్లో తమ ప్రతిభను కనబర్చారు. చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు క్రియ సంస్థ నిర్వహిస్తున్న 11వ రాష్ట్రస్థాయి క్రియ అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు కాకినాడ జేఎన్‌టీయూలో శనివారం ప్రారంభమయ్యాయి.

తొలిరోజు 15 అంశాల్లో..

ఉదయం 7గంటల నుంచి క్రియపిల్లల పండుగ ప్రారంభమైంది. ఇందులో పాల్గొన్న 5నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహభరితంగా పలు అంశాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తొలిరోజునాటికలు, శాస్త్రీయ నృత్యాలు, ఏక పాత్రాభినయం, డిబేట్, మ్యాప్, సైన్స్ ఎగ్జిబిషన్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, వ్యాసరచన, స్టోరీ విశ్లేషణ, అంతర్జాలంలో అన్వేషణ, ప్రాజెక్టులు, క్విజ్, విచిత్ర వేషధారణ, పాటలు తదితర 15అంశాల్లో సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక,శాస్త్రీయ నృత్యప్రదర్శనలు అలరించాయి.

ప్రతిభను వెలికితీసేందుకు దోహదం

విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న కళలను వెలికితీసేలా క్రియ సంస్థ ఒక మహోద్యమంలా ఏటా చిన్నారుల పండుగ నిర్వహిస్తోంది. విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. క్రియ సాంస్కృతిక పోటీలు, క్విజ్ డిబేట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల శక్తిసామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. క్రియ సొసైటీ చిత్తశుద్ధితో విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, తద్వారా భవిష్యత్తులో నచ్చిన రంగంలో రాణించేందుకు బంగారు బాటలు వేస్తోందని కితాబిచ్చారు. భావిభారత పౌరుల పిల్లల పండుగకు జేఎన్‌టీయూ వేదిక కావడం ఆనందంగా ఉందని, నేటిపిల్లలే రేపటి శాస్త్రవేత్తలు అని ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ అన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసిన విద్యార్థులకు క్రియా సంస్థ సభ్యులు 100మంది, 150 మంది జేఎన్‌టీయూకేకి చెందిన బీటెక్, ఎంటీఏ విద్యార్థులు వలంటీర్లుగా సేవలు అందించారు. పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలికలకు యుక్తవయసులో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. సత్యస్కాన్ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు రక్తపరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్రియ సొసైటీ అధ్యక్ష, సెక్రటరీలు పి.శ్రీనివాస్, ఎస్ఎస్ఆర్ జగన్నాథ రావు, ఆర్గనైజర్ జగన్నాథరాజు, యు.మాచిరాజు, డాక్టర్ ప్రవీణ్, జగన్నాథరం పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఏపీ, తెలంగాణాకు చెందిన 350 పాఠశాలలకు చెందిన 8,500మంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక, క్విజ్, వ్యాసరచన తదితర పోటీల్లో పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న జేపీ తదితరులు

తొలిరోజు విజేతలు

మేప్(జూనియర్స్)విభాగంలో విజేత: ఎస్.హేమంత్ రాజ్(సర్పవరం హైస్కూల్, కాకినాడ జిల్లా)
మేప్(సీనియర్స్) విజేత: వి.సూర్యకీర్తి(8వతరగతి)(విద్యాంజలి స్కూల్, కాకినాడ జిల్లా)
గ్రూప్ సాంగ్(జూనియర్స్) విజేత: విజ్ఞాన్ విహార్ హైస్కూల్(మంగళగిరి, ఎన్టీఆర్ జిల్లా)
సీనియర్స్ విజేత: ఎస్‌బీఎంఆర్ ప్రభుత్వ హైస్కూల్(పిఠాపురం, కాకినాడ జిల్లా)
డిబేట్(సీనియర్స్) విజేత: పి.చరణ్, పి.సుభాష్, ఎ.సాయితేజ, విద్యాంజలి స్కూల్(కాకినాడ జిల్లా)
కోలాటం(సీనియర్స్) విజేత: సాలిపేట బాలికల హైస్కూల్(కాకినాడ)
క్లాసికల్ డాన్స్(సీనియర్స్) విజేత: శరణ్య హైస్కూల్(వేమవరం, కాకినాడ జిల్లా)
క్లాసికల్ డాన్స్(సబ్ జూనియర్స్) విజేత: భాష్యం స్కూల్, రామచంద్రపురం(కోనసీమ జిల్లా)
క్లాసికల్ డాన్స్(జూనియర్స్) విజేత: యోగానంద హైస్కూల్(కాకినాడ)
సైన్స్‌ఎక్స్‌పెరిమెంట్స్(సీనియర్స్)విజేత: పట్టా సంజయ్‌వెంకట్, పగడాలపేటహైస్కూల్(కాకినాడ)
సైన్స్‌ఎక్స్‌పెరిమెంట్స్(జూనియర్స్)విజేత: కె.రాజసందీప్‌రాజ్, ఎల్‌పీటీహైస్కూల్, సూర్యారావుపేట(కాకినాడ)


స్వామి వివేకానందుడిగా..


ఝాన్సీలక్ష్మీభాయ్ వేషధారణ


సాంస్కృతిక ప్రదర్శనతో ఆకట్టుకుంటూ..


శక్తి వేషధారణల్లో అమ్మవార్లుగా..


కోయదొర వేషంలో..


అల్లూరి వేషధారణలో చిన్నారి

కాకినాడలో సినీ నటుడు వెంకటేష్ సందడి

- ఓ ప్రైవేట్ చానెల్ ప్రోగ్రాంలో పాల్గొన్న 'సంక్రాంతికి వస్తున్నాం' బృందం


కార్యక్రమంలో నృత్యం చేస్తున్న వెంకటేశ్


దర్శకుడు అనిల్ రావిపూడితో వెంకీ

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరంలో ప్రముఖ సినీనటుడు విక్టరీ వెంకటేష్ శనివారం సందడి చేశారు. 'సంక్రాంతికి వస్తున్నాం..' టీంతో కలిసి ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సినీ హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, దర్శకుడు అనిల్ రావిపూడితోపాటు నటులు రాజేంద్ర ప్రసాద్, నటి గౌతమిలతో కలిసి కాకినాడ పీఆర్ కళాశాల మైదానంలో ఒక ప్రైవేటు టీవీ ఛానల్ నిర్వహించిన 'సంక్రాంతి' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టేజీపై విక్టరీ వెంకటేశ్ నృత్యం చేసి అందరినీ హుషారెత్తించారు. దీంతో పీఆర్ కళాశాల మైదానం ప్రేక్షకులతో కిక్కిరిసింది. యువత కేరింతలతో ఆ ప్రాంతం సందడిగా మారింది.

ఎస్.యానాంలో టూరిజం ప్రాజెక్టుకు బంగారు భవిష్యత్

- మంత్రి నిమ్మల రామానాయుడు
- జగన్ ప్రభుత్వం రూ.150 కోట్లు దోచేసింది: మంత్రి సుభాష్

ఉప్పలగుప్తం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఎస్.యానాం టూరిజం ప్రాజెక్టుకు బంగారు భవిష్యత్ ఉందని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ కోనసీమజిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో నేషనల్ మహిళా బీచ్ వాలీబాల్ పోటీలను క్రీడాజ్యోతిని వెలిగించి శనివారం ఆయన ప్రారంభించారు. వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పలచోళ్ల పద్మనాభం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్.యానాం బీచ్ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు ఎస్.యానాంలో టూరిజం ప్రాజెక్టు అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రభుత్వానికి ఆదాయం, స్థానికులు ఉపాధి కల్పిస్తుందన్నారు..


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.150కోట్లు దోచేసిందని కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. కూటమి పాలనలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఎస్.యానాంలో టూరిజం ప్రాజెక్టు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలన్నదే తన లక్ష్యమన్నారు. సంక్రాంతి సంబరాలకు బీచ్‌ను వేదికగా చేయడం ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఎస్.యానాం బీచ్ వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లంకే భీమరాజు, సంయుక్త కార్యదర్శి అయితాబత్తుల అజయ్‌సింగ్, సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, వాటర్ డీసీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, అరిగెల నానాజీ, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆర్డీవో కె.మాధవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా బీచ్ వాలీబాల్ పోటీలు

అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్.యానాంలో శనివారం నేషనల్ మహిళా ఇన్విటేషన్ బీచ్‌వాలీబాల్ పోటీలు శనివారంరాత్రి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో తొలుత గోవా, పుదుచ్చేరి జట్ల మధ్య పోరు జరిగింది. రాత్రి 9.30 గంటలకు మూడో మ్యాచ్ ఆంధ్రా, పుదుచ్చేరి జట్ల మధ్య పోటీ కొనసాగుతోంది. టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి గొలకోటి ఫణీంద్రకుమార్ పర్యవేక్షణలో కామన మధుతోపాటు పలువురు పీడీలు, పీఈటీలు, నేషనల్ రిఫరీలు పోటీలను నిర్వహించారు.


హోరాహోరీగా తలపడుతున్న బీచ్ వాలీబాల్ జట్లు

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం

- స్వామివారి ఒకరోజు ఆదాయం రూ.42.93లక్షలు

ఆత్రేయపురం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్ర పుష్పం, ఐశ్వర్యలక్ష్మిహోమం, బాలబోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులబారాలు, కానుకలు సమర్పించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.42.93598 లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.


ప్రత్యేక అలంకరణలో వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి, మాడవీధుల్లో పోటెత్తిన భక్తులు

పండ్ల తోటల సాగుకు నూతన యాజమాన్య పద్ధతులు

అఖిల భారత సమన్వయ పండ్ల పరిశోధనా ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రకాష్ పాటిల్

కొవ్వూరు ఉద్యాన పరిశోధనా కేంద్రం పరిశీలన

పరిశోధన ప్రగతిపై శాస్త్రవేత్తలతో సమీక్ష





కొవ్వూరు అరటి పరిశోధనా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రకాష్ పాటిల్, పలు అంశాలను వివరిస్తున్న శాస్త్రవేత్తలు

కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా పండ్ల తోటలు సాగుచేసే రైతులకు ఎప్పటికప్పుడు నూతన యాజమాన్య పద్ధతులు అందజేస్తున్నట్టు అఖిల భారత సమన్వయ పండ్ల పరిశోధనా ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రకాష్ పాటిల్ అన్నారు. శనివారం కొవ్వూరు ఉద్యాన పరిశోధనా కేంద్రాన్ని ఆయన పరిశీలించి ఏడాదిగా జరుగుతున్న పరిశోధన ప్రగతిపై శాస్త్రవేత్తలతో సమీక్షించారు. పండ్లలో కొత్త రకాల ఉత్పత్తి, వేరే ప్రాంతాల్లో విడుదల చేసిన వంగడాలు ఈ ప్రాంతంలో సాగుకు అనుకూలతలు, సాగులో నూతన యాజమాన్య పద్ధతులు, అరటిని ఆశించే తెగుళ్లను ఎదుర్కోవడానికి చేస్తున్న పరిశోధనలను అడిగి తెలుసుకున్నారు. పరిశోధనా ఫలితాలు ఎంతవరకు రైతులకు అందుతున్నాయో తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పండ్ల తోటలు సాగుచేసే రైతులు నష్ట పోకుండా పరిశోధనలు జరుపుతున్నామన్నారు. ఈ పరిశోధనలకు కేంద్రం నుంచి 75 శాతం, రాష్ట్రం నుంచి 25శాతం నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, కడప జిల్లా అనంత రాజుపేట, వెంకట్రామన్నగూడెం, కొవ్వూరు 4 కేంద్రాల్లో అరటి, పనస, సపోట, మామిడి, బొప్పాయి, జామ, నిమ్మ జాతికి చెందిన పంటలపై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. సాగులో రసాయనాలు తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. దేశంలో వివిధ ప్రాంతాలకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులను కనుగొంటున్నామన్నారు. ప్రతి రెండేళ్లకు యూనివర్శిటీ నుంచి నూతన యాజమాన్య పద్ధతులపై ఉద్యాన పంచాంగం (డైరీ), పుస్తకాలను తయారుచేసి రైతులకు అందజేస్తున్నామన్నారు. పరిశోధనల అనంతరం పరీక్ష చేసి వచ్చిన ఫలితాలపై రైతులు సంతృప్తి చెందితే అధికసంఖ్యలో మేలైన వంగడాలను తయారుచేసి అందజేస్తున్నామన్నారు.

రెండేళ్లలో మేలైన డ్రాగన్ ఫ్రూట్

వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ డైరెక్టర్ ఎం.మాధవి మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పద్దిపర్రులో రైతు 3 ఎకరాల్లో అవకాడో పంట సాగు చేస్తున్నారన్నారు. డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, రాంభూటన్ పండ్లకు సంబంధించి వెంకట్రామన్నగూడెంలో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. రైతులు సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటల్లో చీడపీడలతో పాటు, పండ్ల సైజు చిన్నదిగా ఉండడం, నాణ్యత వంటి అంశాలపై మూడేళ్లుగా పరిశోధనలు చేస్తున్నామన్నారు. మరో రెండేళ్లలో మేలైన డ్రాగన్ ఫ్రూట్ వంగడాలను రైతులకు అందజేస్తామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో, వాతావరణ మార్పులు కారణంగా సంభవించే సమస్యలు, ప్రస్తుతం రైతులు సాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై 20 కేంద్రాల్లో ఎప్పటికప్పుడు పరిశోధనలు చేసి రైతులకు సూచనలు ఇస్తున్నామన్నారు. దేశం మొత్తంలో భారతీయ సమన్వయ పరిశోధన మండలి పరిధిలో ఉష్ణ మండలం, సమ ఉష్ణ మండలంలో పండ్లతోటలపై పరిశోధనలు చేసి గ్రూపు సమావేశాల్లో శాస్త్రవేత్తలు పరిశోధనా ఫలితాలను ఒక రికొకరు షేర్ చేస్తున్నామన్నారు. కొవ్వూరు ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త పి.లలితా కామేశ్వరి మాట్లాడుతూ ఐదేళ్లుగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని గిరిజన ప్రాంతాల్లో రైతులకు టిష్యూ కల్చర్ అరటి మొక్కలు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆదివారం మారేడుమిల్లిలో క్షేత్ర సందర్శనకు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు వి.శివకుమార్, ఎ.స్నేహలత, కె.రవీంద్రకుమార్ ఉన్నారు.

పగటి పూట రెక్కీ... ఇంట్లో ఎవరూ లేకపోతే చోరీ!

చోరీ కేసుల్లో నిందితుడు.. కాకినాడలో అరెస్ట్

రూ.11.16 లక్షల విలువైన ఆభరణాలు, నగదు స్వాధీనం



పట్టుబడ్డ చోరీ సొత్తును విలేకర్లకు చూపుతున్న డీఎస్పీ రామచంద్రరావ్

కాకినాడ క్రైం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడుగా పగటి పూట రెక్కీ నిర్వహిస్తాడు. ఇంట్లో ఎవరూ లేరని తెలిసిన మరుక్షణం ఆ ఇంటిని కొల్లగొట్టి ఉన్నకాడికి దోచుకుంటాడు. నిండా రెండు పదుల వయస్సు లేని ఆ యువకుడు గతేడాదిగా పోలీసులకు చిక్కకుండా యదేచ్ఛగా చోరీలు చేస్తూ చివరికి కాకినాడ పోలీసులకు దొరికిపోయాడు. నిందితుడి నుంచి రూ.11,16,840 విలువైన 129 గ్రాముల బంగారు ఆభరణాలు, 560 గ్రాముల వెండి వస్తువులు, రూ.1,50,000 నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ త్రీటౌన్ సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఇన్‌చార్జి డీఎస్పీ ఆర్.రామచంద్రరావ్ నిందితుడి వివరాలు వెల్లడించారు. ఇటీవల కాకినాడ టౌన్, రూరల్ పరిసర ప్రాంతాల్లో పగటిపూట దొంగతనాలు అధికం కావడంతో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన ఆదేశాల మేరకు అడ్మిన్ ఎస్పీ ఎంజెవి భాస్కరరావ్ పర్యవేక్షణలో డీఎస్పీ రామచంద్రరావ్ నేతృత్వంలో సీసీఎస్ సీఐ వి.కృష్ణ, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగదుర్గారావ్‌ల బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బందికి స్థానిక ఎస్ఆర్ఎంటీ పార్శిల్ ఆఫీస్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ యువకుడు తారసపడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా కాకినాడ పర్లోపేట రాజీవ్‌గృహకల్ప అపార్ట్‌మెంట్స్‌కు చెందిన సుంకర తేజగా తెలిపాడు. స్థానిక పీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ జల్సాలకు మరిగాడు. ఈ నేపథ్యంలో సులువుగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలను ప్రవృత్తిగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ఏడాదిగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, ఇంద్రపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకటి, సర్పవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడని డీఎస్పీ తెలిపారు. అతడి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ వినయ్‌ప్రతాప్, క్రైం డిటెక్టివ్ ఏఎస్ఐ కొప్పిశెట్టి గోవిందరావ్, ఏఎస్ఐ ధనరాజ్, హెచ్‌సీలు ప్రసాద్, వర్మ, పీసీలు ఈశ్వరరావ్, నాయుడులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

నూతిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



కుమారపురంలో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

పిఠాపురం రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కుమారపురంలో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడగా మృతదేహాన్ని శుక్రవారం గుర్తించారు. గ్రామానికి చెందిన కటారి బాబ్జి(35), నాగుకు వివాహమై ఎనిమిది సంవత్సరాలు కావస్తోంది. బాబ్జి కూలీ పని చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వారికి పిల్లలు లేరు. అదే సమయంలో భార్య తరచూ పుట్టింటికి వెళ్తుండడంతో ఇద్దరి మధ్య వివాదాలు జరిగాయి. ఇదే రీతిలో భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో బాబ్జి ఈ నెల 26వ తేదిన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీనిపై కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2రోజులు గాలించారు. గ్రామంలోని పంటపొలాల్లో ఉన్న నూతిలో దూకి ఆత్మహత్య చేసుకోగా శనివారం పోలీసులు గుర్తించారు. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

ఇద్దరికి తీవ్రగాయాలు

పిఠాపురం రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బైక్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెదపూడికి చెందిన అన్నదమ్ములు మేడపాటి రాజకుమార్, వసంతకుమార్ మోటార్‌సైకిల్‌పై పిఠాపురం మండలం భోగాపురంలోని బంధువుల ఇంటికి బయలుదేరారు. జల్లూరు నుంచి ఎఫ్‌కేపాలెం మీదుగా వస్తుండగా పిఠాపురం నుంచి సామర్లకోట వెళ్తున్న కారు ఢీకొంది. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బైక్‌ను కారు ఢీకొన్న దృశ్యం

మాస్టర్ ప్లాన్ ప్రకారం వెంకన్న ఆలయాభివృద్ధి

వాడపల్లిలో రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ సందర్శన



వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న కమిషనర్

ఆత్రేయపురం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిందని, మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాభివృద్ధి, భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టిసారించిందని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనరు ఎస్.సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఆయన దర్శించుకున్నారు. తొలుత అర్చక బృందం పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాడపల్లి వెంక న్న క్షేత్రం గత 12 ఏళ్ల నుంచి దినదినాభివృద్ధి చెం దుతుందని తద్వారా భక్తుల సంఖ్య అధికంగా ఉన్న దృష్ట్యా వసతి సౌకర్యాలు ఈ క్షేత్రంలో లేకపోవడంతో మాస్టర్ ప్లాన్ ప్రకారం భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతి, సకాలంలో దర్శనం అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పార్కింగ్ అన్నదానం, భక్తులకు పులిహర, ప్రసాదాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, చిన్నపిల్లలకు ప్రత్యేక దర్శనం కల్పిస్తామన్నారు. కంపార్ట్‌మెంట్లు, క్యూకాంప్లెక్స్‌లు స్లాట్ విధానం అమలు చేసి భక్తులకు నిర్ణీత సమయంలో దర్శనం అందించేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు క్షేత్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్‌కు వివరించారు.

భక్తుల ఆగ్రహం

శనిత్రయోదశి పర్వదినం కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రముఖుల తాకిడి అధికంగా ఉండటంతో భక్తులు గంటల తరబడి క్యూలలో నిలబడి ఉండిపోయారు. రూ.200 దర్శనం టికెట్టు పొందిన భక్తులు సుమారు 5గంటలు క్యూలలో నిరీక్షించారు. వీఐపీల సిఫార్సులేఖలతో వచ్చిన భక్తులకు దర్శనాలు సులభంగా అవ్వడంతో క్యూలలో వేచి ఉన్న భక్తులు ఆలయ అధికారులపై మండిపడ్డారు. దేవదాయ కమిషనర్ సత్యనారాయణ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనరు భక్తులతో మాట్లాడి వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లలకు త్వరగా దర్శనమయ్యేలా ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాలు, బిస్కెట్లు క్యూలైన్లలో వారికి అందించాలన్నారు. ప్రతీ శనివారం దర్శనాలకు ఆలస్యం కావడంతో లఘుదర్శనం మాత్రమే నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.



ఆలయంలో కమిషనర్‌ను ప్రశ్నిస్తున్న భక్తులు

అస్సాగో బాధితుల అఖిలపక్ష భేటీ భగ్నం

కోరుకొండ పోలీస్‌స్టేషన్‌కు బాధితుల తరలింపు



అస్సాగో బాధితులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

గోకవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో అస్సాగో ఇథనాల్ కంపెనీ బాధితులు, యాజమాన్యం మధ్య రోజూ ఏదోక రూపంలో వార్ కొనసాగుతూనే ఉంది. మరోపక్క పోలీసుల నుంచి కూడా బాధితులు ప్రతిఘటన ఎదుర్కోవడం తప్పడం లేదు. అస్సాగో పరిశ్రమ నుంచి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉన్నతాధికారులకు వివరించినప్పటికీ ఫలితం లేకపోవడంతో అఖిలపక్ష సమావేశానికి బాధితులు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం గ్రామంలోని రామాలయం సెంటర్ వద్ద సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సమావేశ స్థలం వద్దకు చేరుకుని సమావేశ నిర్వహణకు అనుమతి లేదంటూ బాధితులతో వాదించారు. తరువాత బాధితులను కోరుకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో గ్రామంలోకి వచ్చిన సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్య చంద్రను గ్రామం నుంచి వెనక్కి పంపితేనే బాధితులను విడిచి పెడతామంటూ పోలీసులు హుకుం జారీ చేశారు. సమాచారం అందుకున్న సూర్యచంద్ర కోరుకొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితుల ఇబ్బందులను పోలీసులకు వివరించారు. సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని సీఐ సత్య కిషోర్, ఎస్ఐ పవన్‌కుమార్‌ను కోరారు. గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన పరిశ్రమను వదిలి బాధితులపై కేసులు నమోదు చేయడం దురదుష్టకరమన్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించినవారిలో చందాసి చినబాబు, బూలా అబ్బులు తదితరులున్నారు. గ్రామంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు భారీ ఎత్తున మోహరించారు.

మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్, ప్రజాప్రతినిధులు

కోరుకొండ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సివిల్ సప్లయి శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు శనివారం తూర్పుగోదావరి జిల్లా మధురపూడి విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రమాదాల్లో బాధితులైన జనసేన క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేసేందుకు వచ్చిన మంత్రి నాదెండ్లకు మధురపూడి విమానాశ్రయం వద్ద పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వాగతం పలికారు. నాదెండ్లకు ఎమ్మెల్యే బత్తుల గజమాల వేసి సత్కరించారు. ధాన్యం బస్తాలతో నిండిన రెండెడ్ల బండి నమూనాను అందజేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే బత్తుల రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి, తోట పవన్‌కుమార్, జనసైనికులు, వీర మహిళలు ఉన్నారు.

విజయదుర్గా పీఠాన్ని సందర్శించిన టీటీడీ ప్రధాన అర్చకుడు



విజయదుర్గాకు పూజలు చేస్తున్న టీటీడీ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు

రాయవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు శనివారం సందర్శించారు. విజయదుర్గా అమ్మవారికి అర్చనలు, హారతులు నిర్వహించి పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. తిరుమల నుంచి తీసుకువచ్చిన శ్రీవారి ప్రసాదాలు, లడ్డూలు గాడ్‌కు అందజేసి గాడ్‌ను శ్రీవారి శేషవస్త్రంతో వేణుగోపాల దీక్షితులు సత్కరించారు. అనంతరం పీఠంలో జరుగుతున్న పవిత్రోత్సవాలను ఆయన కొద్దిసేపు తిలకించారు. విజయదుర్గా పీఠంలో తిరుపతి వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయదుర్గాదేవి, విజయ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. వైఖానస పండితులు సాయి బృందం ఆధ్వర్యంలో విజయదుర్గా అమ్మవారికి అర్చనలు, స్వామివారికి అమ్మవార్లకు అర్చనలు, హోమం పూర్ణాముతి నిర్వహించారు. పీఠాధిపతి గాడ్ పవిత్రోత్సవాలు విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం అర్చకులు స్వామి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.

మెప్మా ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ

కార్పొరేషన్ (కాకినాడ), డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 14 పురపాలక సంఘాల పరిధిలో వివిధ రకాలైన నైపుణ్యరంగాలైన ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, ఏసీ, గీజరు, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ రిపేరు, బ్యూటీషియన్, పెయింటర్లకు ఎన్ఎస్‌డీసీ ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని మెప్మా అధికారులు తెలిపారు. దీనిలో అర్హత పొందినవారికి హోమ్ ట్రయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా ఆన్‌బోర్డు చేసి వారికి జీవనోపాధి కల్పించడంలో భాగంగా ఈనెల 31లోగా స్థానిక పురపాలక సంఘంలో మెప్మా విభాగంలో వివరాలు నమోదు చేయించుకోవాలని వారు కోరారు.

మందేశ్వరాలయానికి క్యూ కట్టిన భక్తులు

స్వామివారి ఆదాయం రూ.33.85లక్షలు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వేలాది మంది భక్తులు

కొత్తపేట, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): శనిత్రయోదశి సందర్భంగా శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మందపల్లి శనేశ్వర(మందేశ్వర) స్వామివారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే సర్వదర్శనాలు, తైలాభిషేకాలకు క్యూ కట్టారు. దేవదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి శేషవస్త్రం, చిత్రపటం అందించారు. వేద ఆశీర్వచనం అందించారు. స్వామివారికి ఏడేళ్లకు గాను ప్రతీ శనివారం తైలాభిషేకం నిమిత్తం రూ.1.45లక్షలు చెల్లించారు. శనివారం వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.33,85,938 ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

బాలబాలాజీ స్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు

మామిడికుదురు, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారికి శనివారంప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాల మధ్య సుప్రభాత సేవ చేసి స్వామివారికి తొలిహారతి ఇచ్చారు. దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.2,12,910 ఆదాయం వచ్చిందని.. స్వామివారిని 3518మంది భక్తులు దర్శించుకుని, 2429 మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు పేర్కొన్నారు.

సత్యదేవుని సన్నిధిలో ఐఏఎస్‌ల పూజలు



ఐఏఎస్ అధికారులకు స్వామివారి ప్రసాదం అందజేస్తున్న ఈవో సుబ్బారావు

అన్నవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధిలో శనివారం బీహార్ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారులు డాక్టర్ సిద్ధార్థ, ఎస్.విజయలక్ష్మిలు స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేయగా ఈవో వారికి స్వామివారి ప్రసాదం అందజేశారు.

రూ.లక్ష విరాళం

అన్నవరం దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి కాకినాడకు చెందిన పాలూరి వీరవెంకట నమశ్శివాయ రూ.లక్ష విరాళంగా సమర్పించారు. దాత ఈ మొత్తాన్ని ఆలయ ఈవో సుబ్బారావుకు అందజేయగా దాతను ఆయన అభినందించారు.



ఈవోకు విరాళం అందజేస్తున్న దాత

నేడు ఉమ్మడి జిల్లా బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు ఈనెల 29వ తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కన్వీనర్ ఏవీడీ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 3, 4, 5 తేదీల్లో జరగబోయే 50వ అంతర్ జిల్లాల కబడ్డీ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు బాలురు 70 కిలోల బరువు, బాలికలు 65 కిలోల బరువు ఉండాలని, ఆధార్ కార్డు, జిరాక్సు కాపీలు తీసుకురావాలని సూచించారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు, పీడీలు తమ విద్యార్థులను ఆర్ట్స్ కళాశాల గ్రౌండుకు తీసుకురావాల్సిందిగా కోరారు.



స్వామివారి దర్శనానికి క్యూలలో వేచి ఉన్న భక్తులు

శృంగారవల్లభస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

పెద్దాపురం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామిని భక్తులు శనివారం దర్శించుకున్నారు. దీంతో ప్రత్యేక దర్శన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.88,440 అన్నదాన విరాళాలు రూ.60,464 ఆదాయం, కేశఖండన ద్వారా రూ.3,880, తులాభారం, కానుకలు ద్వారా రూ.100, లడ్డూ ప్రసాదం విక్రయం ద్వారా రూ.17,235 వెరసి రూ.1,70,119 ఆదాయం సమకూరినట్లు ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. 9వేల మంది భక్తులు స్వామిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION

Short Tenders invited from contractors for NIT No.14 to 30/2024-25, Dt:28.12.2024 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 17 works. Est. cost of Rs.1.50 Lakhs to Rs.20.00 Lakhs.
Last date for receipt of short tender notice Dt:09.02.2025 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact:0884-2378457

Executive Engineer
APEWIDC, Kakinada

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE
గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్, Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:199732

స్లాబు లీకేజి రిపేర్
స్లాబు లీకేజి, బాత్‌రూమ్ లీకేజి, గోడ చెమ్మలు మొ॥ వాటిని ఆధునిక కెమికల్స్‌తో గ్యారంటీగా నివారించబడును. BVT Groutings, KKD & RJY సెల్:95534 16516, 95029 66504
Ajd:25

WANTED
రాజమండ్రి సిటీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. వయస్సు 50 సం॥లోపు. ఆకర్షణీయమైన జీతము. Cell : 9618331069, 8247814976.
AJG-204011

4 Lines CLASSIFIED Rs.230/- Only

ఆపదలో ఉన్న వారికి జనసేన అండ



బీమా చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి మనోహర్

- పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్
- క్రియాశీలక సభ్యత్వం ఉన్న కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ

రాజానగరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కష్ట కాలంలో పనిచేసిన వారికి, ఆపదలో ఉన్న వారికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నియోజక వర్గ కేంద్రమైన రాజానగరంలోని రాయల్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యత్వాల బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దీనిలో భాగంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు పొంది ప్రమాదవశాత్తూ మృతి చెందిన కుటుంబాలకు ఒక్కరికి రూ.5 లక్షలు వంతున 21 మందికి బీమా నగదు చెక్కులను మంత్రి మనోహర్, దుర్గేష్, ఎంపీ ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో గతంలో 60 వేలు ఉన్న జనసేన పార్టీ సభ్యత్వాలు నేడు 14 లక్షలు నమోదైనట్టు చెప్పారు. కష్టకాలంలో సమస్యల్ని అధిగమించి, అండగా నిలబడాలనే ఉద్దేశంతో పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వా లకు రూపకల్పన చేశారన్నారు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో రూ.600 కోట్లు ధాన్యం కొనుగోలు చేసి, 24గంటల్లో 95శాతం మందికి నగదు చెల్లింపులు చేశామన్నారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయంగా ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందన్నారు. ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం పనిచేసే వారికి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారి కుటుంబాలకు రక్షణగా నిలుస్తోందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో 27 వేల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మృతులకు ఆత్మశాంతి కలగాలని కోరుతూ కొద్దిసేపు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, బొలిశెట్టి చంద్రశేఖర్, వై.శ్రీను, గంటా స్వరూప, కడాలి ఈశ్వర్, చాగల్నాడు లిఫ్టు ఇరిగేషన్ సంఘ అధ్యక్షులు అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

ఈ నెలాఖరు వరకు ఎస్సీ కులాల

సర్వే జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

కలెక్టర్ ప్రశాంతి



రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కులాల సర్వే జాబితాపై ఈ నెలాఖరు వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు సర్వే ప్రక్రియ ఈ నెల 26న చేపట్టామని, కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను ప్రకటించామన్నారు. ఈనెల 31 వరకు జాబితాను ప్రభుత్వం నిర్దేశిత ఫార్మాట్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రచురిస్తామన్నారు. జాబితాలో అందించిన సమాచారానికి సంబంధించి పౌరులు లేదా ఏదైనా మూడో పక్షం ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను లేవనెత్తవచ్చని తెలిపారు. వాటిని సంబంధిత సెక్రటేరియల్‌లోని గ్రామ, రెవెన్యూ అధికారి సేకరించి పోర్టల్‌లో డిజిటలైజ్ చేస్తారని తెలిపారు. సదరు సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు. విచారణ సందర్భంలో కనుగొన్న వాటి ఆధారంగా వీఆర్వోకు సిఫార్సులను సిద్ధం చేసి నివేదిక అందజేయాల్సి ఉంటుందన్నారు. తహశీల్దార్, ఆర్ఐ, వీఆర్వో ఇద్దరి నుంచి రిమార్క్‌లు, సిఫార్సులను సమీక్షిస్తామని కలెక్టర్ తెలిపారు.

డీఎస్పీ భవ్యకిషోర్.. టూటౌన్ స్టేషన్ తనిఖీ



టూటౌన్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని టూటౌన్ పోలీసు స్టేషన్‌ను శనివారం సౌత్ జోన్ డీఎస్పీ కె.భవ్యకిషోర్ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన భవ్యకిషోర్ రికార్డులు పరిశీలించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, సస్పెక్ట్ సీట్ హోల్డర్స్ కదలికలపై ఎంత వరకు నిఘా పెట్టారు తదితర అంశాలను ఆరా తీసారు. ఈ సందర్భంగా సీఐ గణేష్, ఎస్ఐ నాగరాజు, రైటర్ శేఖర్, కానిస్టేబుల్ కరీం పాల్గొన్నారు.

కరెంట్ మంటలు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ మంటలు ఆరడం లేదు. చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు శుక్రవారం ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. అయితే చార్జీల పెంపునకు కారణం వైసీపీ ప్రభుత్వ హయాంలో చార్జీలు పెంచి ఇప్పుడు ధర్నాలు చేయడంపై కూటమి నాయకులు గళమెత్తారు. నాడు విద్యుత్‌పై అదనపు భారాలు మోపి ఇప్పుడు ప్రజల ముందుకు ఎలా వస్తారని నిలదీశారు.

జగనే కారకుడు: ఎమ్మెల్యే గోరంట్ల



విద్యుత్ అదనపు భారాలకు జగనే కారకుడని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆరోపించారు. రాజమహేంద్రవరం లో తన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. నాశిరకం బొగ్గుకొని ఉత్పత్తి పడిపోతే అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేశాడని.. దాని ప్రభావంతోనే అదనపు చార్జీలతో భారాలు మోపాడని అన్నారు. పదిన్నర లక్షల కోట్లు అప్పు తెచ్చి ఏమి చేశావో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కరెంట్ చార్జీలు పెరగడానికి జగనే కారణమన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల పరిశ్రమలు మూతపడ్డాయన్నారు.ఈ రోజు పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

విద్యుత్ రంగం నాశనం: ఎమ్మెల్యే వాసు



రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వనాశం చేసింది నువ్వు కాదా జగన్ అని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద 'ఆంధ్రజ్యోతి'లో మాట్లాడారు.జగన్ అవినీతి, బంధుప్రీతి, వనరుల దోపిడీ వల్ల రాష్ట్రం ఈ రోజు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు.ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారాలు మోపాడని ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల తక్కువ రేటుకు వచ్చే 7 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తిని కోల్పోయామన్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జరిగిందన్నారు. జెన్‌కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే కారణమన్నారు. కమీషన్ల కోసం విద్యుత్ కొరతను చూపించి అధిక ధరకు కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చిందన్నారు. చార్జీలు అతనే పెంచి ఏమీ ఎరుగునట్టు ధర్నాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. విద్యుత్ రంగాన్ని చంద్రబాబు బలోపేతం చేస్తున్నారని.. భవిష్యత్‌లో ప్రజలపై విద్యుత్ భారాలు ఉండవన్నారు.

విద్యుత్ అదనపు భారాలకు జగనే కారకుడని కూటమి ఎమ్మెల్యేల గళం

జగన్ నిర్వాకమే: ఆదిరెడ్డి



విద్యుత్ ట్రూఅప్ చార్జీల విధింపు జగన్ నిర్వాకమే అనేది ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఓ ప్రకటనలో అన్నారు. తన చేతకానితనంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్.. విద్యుత్ వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేవాడన్నారు. అయితే అనుభవజ్ఞులైన తమ నాయకుడు చంద్రబాబు చాకచక్యంతో సోలార్, పవన విద్యుత్‌లకు ప్రాధాన్యమిస్తున్నారని, ధర్మల్‌విద్యుల్ ప్లాంట్‌లను గాడిలో పెడుతున్నారని చెప్పారు. ప్రతి రంగంలోను కోట్లాది రూపాయలు దోచేసిన జగన్ అండ్‌కో విద్యుత్ రంగంలోను భారీ దోపిడీకి పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6నెలల కాలంలో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని జగన్ చేసిన తప్పులను సరిచేసుకుంటూ వస్తున్నారని ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తారని ఈ దగాకోరుల మాటలు వినొద్దని ఆదిరెడ్డి చెప్పారు.

ఆ పాపం జగన్‌దే: ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌దేనని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో అన్నారు. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి, ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ వనరులు ఉన్న రాష్ట్రంలో నేటి పరిస్థితికి ముమ్మాటికి జగన్‌రెడ్డి అవినీతి, కక్ష సాధింపు విధానాలే కారణమన్నారు. గత ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపారన్నారు. జగన్ ప్రభుత్వంలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు వంటి విద్యుత్ పరికరాలు అధికరేట్లకు కొనుగోలు చేయడంతో వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. సెకి ఒప్పందం వలన విద్యుత్ సంస్థలకు సంవత్సరానికి రూ.3850 కోట్లు, 30 సంవత్సరాలకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాలు మోపారన్నారు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే అన్నారు.

రతన్ టాటా జయంతి

రాజానగరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దివంగత రతన్ టాటా జయంతిని రాజానగరంలోని దివ్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది విద్యార్థులు రతన్ టాటా అనే ఆంగ్ల అక్షరాలు ఆకృతిగా ఏర్పడి నివాళులర్పించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ బర్ల విజయ్ మాట్లాడుతూ ప్రపంచంలోని గొప్పవ్యక్తుల్లో రతన్ ఒకరని, ఆయన దాతృత్వాన్ని విద్యార్థులకు వివరించారు.

బాల్య వివాహాలు చేయడం నేరం



బలభద్రపురంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

- ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
- నియోజకవర్గ స్థాయి భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం
- గర్భిణులకు సీమంతాలు
- విద్యార్థులకు బహుమతుల ప్రదానం

బిక్కవోలు, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తల్లిదండ్రులకు సూచించారు. బలభద్రపురంలో శనివారం నియోజకవర్గ స్థాయి భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని దీని వల్ల ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారన్నారు. బాలింతలు, గర్భిణులు, బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, రక్తహీనత వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా 70 మంది గర్భిణులకు ఆయన సీమంతాలు జరిపారు. అలాగే సెప్టెంబరు నెల 28న బిక్కవోలు, అనపర్తి, రంగంపేట మండలాల్లోని 20 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఈ కార్యక్రమంపై డిబేట్, వకృత్వం, ఫ్యాషన్ షో నిర్వహించగా వారిలో విజేతలు 120 మందికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. రంగపేట ఐసీడీఎస్ సీడీపీ జెస్సీఫ్లోరెన్స్ బాలల హక్కులు, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, పోక్సో పీసీపీఎస్ డిటి చట్టాల గూర్చి వివరించారు. ఇది లా ఉండగా బలభద్రపురం షిర్డీ సాయి మందిరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి తన సోదరి తేతల విజయలక్ష్మి మొక్కును తీర్చారు. ఎమ్మెల్యేగా తాను గెలుపొందితే ఆమె పాలకోవాతో బాబాకు తులాభారం ఇస్తానని మొక్కడంతో 90 కిలోల పాలకోవాతో తులాభారం మొక్కును తీర్చానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను బాబా మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సబ్బెళ్ల పురుషోత్తమరెడ్డి, అనసూయ దంపతులు సత్కరించారు. కార్యక్రమాల్లో నల్లమిల్లి సత్యవతి, మహాలక్ష్మి, తేతల విజయలక్ష్మి, కూటమి నాయకులు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, ఆళ్ల గోవిందు, పడాల రాము, వెలుగుబంట్ల సత్తిబాబు, జుత్తుగ సూర్యకుమారి, బేరా వేణమ్మ, పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

రాజానగరం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు రాజానగరంలో ఈ నెల 30న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్రప్రసాద్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మూడు ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నాయన్నారు. ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ, ఎం/డి ఫార్మసీ, డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసిన 19-35 సంవత్సరాల వయసున్న నిరుద్యోగులైన యువతీయువకులను అర్హులుగా పరిగణిస్తారన్నారు. జాబ్ మేళాకు రెజ్యూమ్‌తో పాటుగా ఆధార్ కార్డు, ఇతర సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో ఆరోజు ఉదయం 10గంటలకు రాజానగరంలోని ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 99888 53335; 87126 55686; 87901 18349, 87901 17279 మొబైల్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో రేషన్‌కార్డుల సర్దుబాటు కారణంగా ఏర్పడిన ఖాళీల్లో డీలర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్ పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం ఒక ప్రకటన చేశారు. ప్రస్తుతం డీలర్లు రాజీనామా/మరణం వల్ల ఇప్పటి వరకూ గుర్తించిన ఖాళీలను, రేషన్ కార్డుల సర్దుబాటు ద్వారా కొత్తగా ఏర్పడిన ఖాళీల్లో శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించడానికి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. డీలర్ల ఎంపిక రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా జరుగుతుందన్నారు. ఆసక్తి కల్గిన అభ్యర్థులు తమ దరఖాస్తులను జనవరి 8వ తేదీలోగా సంబంధిత తహశీల్దారు కార్యాలయం, లేదా సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

నేడు విద్యుత్ బిల్లుల కౌంటర్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో బిల్లుల చెల్లింపులు కౌంటర్‌లు తెరిచేఉంటాయని వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించవచ్చని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కె తిలక్ కుమార్ సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గర్భిణులకు టీకాలు

సీతానగరం,డిసెంబర్ 28(ఆంధ్రజ్యోతి) : సీతానగరం పీహెచ్‌సీ వైద్యులు డా.ఏవీకె చైతన్య ఆధ్వర్యంలో సీతానగరం మండలంలోని అన్ని గ్రామాల్లో గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. బొబ్బిల్లంక గ్రామంలో ఇటుకల బట్టీ వద్ద టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో వై సుబ్బారాయుడు, ఏఎన్ఎం దేవి పాల్గొన్నారు.

వైభవోపేతంగా నందీశ్వర అభిషేకం

కడియం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): వీరవరం ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో శనిత్రయోదశి పర్వదినం పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి వెంకట ఉమామహేష్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతికి గరికపూజ, అభిషేకం, ఉమారామలింగేశ్వరస్వామికి పంచద్రవ్యాలతో అభిషేకాలు, శనీశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం నందీశ్వరుడికి పాలాభిషేకం నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు.

మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి నష్టం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి నష్టమని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. రాజమహేంద్రవరం ధర్మంచర కమ్యూనిటీ హాలులో శనివారం విలేకరులతో మాట్లాడారు. మన్మోహన్‌సింగ్‌తో గడిపిన క్షణాలు మధుర జ్ఞాపకాలుగా భావిస్తున్నానన్నారు.దేశ ఆర్థిక ప్రగతికి మన్మోహన్‌సింగ్ తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడడం ప్రమాదకరమన్నారు. తొలుత మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. సమావేశంలో అల్లు బాబి, బండారు మధు పాల్గొన్నారు.

ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో..

రాజమహేంద్రవరం కల్చరల్ : ఎస్‌కే వీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డివిరామణమూర్తి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ జి.శరత్‌బాబు, వై.స్వర్ణశ్రీ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌కేవీటీలో మన్మోహన్‌సింగ్‌కు నివాళులు



జీఎస్ఎల్‌లో తిరుమల చైర్మన్ తిరుమల రావుకు సత్కారం

జీఎస్ఎల్‌లో దంత వైద్య విద్యార్థుల ఫ్రెషర్స్‌డే

రాజానగరం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): వైద్య విద్యార్థులు చదువుకు అధిక ప్రాధాన్యమిస్తూ తల్లిదండ్రులు గర్వించే స్థాయికి ఎదగాలని ప్రముఖ విద్యావేత్త, తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు ఆకాంక్షించారు. రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ దంత వైద్య కళాశాల-2024 ఫ్రెషర్స్ డే జీఎస్ఎల్ సంస్థల చీఫ్ మెంటార్ డాక్టర్ గన్ని భాస్కరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. తిరుమలరావు మాట్లాడుతూ బీడీఎస్(బాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ) కోర్సు ఇతర మెడికల్ సూపర్ స్పెషాలిటీ, సబ్ స్పెషాలిటీ కోర్సులకు అనుసంధానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ పీస్ బిల్డర్ అవార్డు అందిస్తున్న ఎమ్మెల్యే వాసు

థామస్‌కు అవార్డు అందజేత

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో దహించు అగ్ని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. నేషనల్ పీస్ బిల్డర్ అవార్డును దహించు అగ్ని సంస్థ సీఈవో డాక్టర్ థామస్‌కు ప్రదానం చేశారు. దహించు అగ్ని సేవకులు 2 వేల మందికి కొత్తదుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ మధుసూదన్, షీబాథామస్, సిస్టర్ కేతరిన్ ,సిస్టర్ కరిష్మా , పాస్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

31 వరకు పన్నులకు వెసులుబాటు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నులు చెల్లింపుదారులంతా ఈ నెల 31వ తేదీలోపు అపరాధ రుసుం లేకుండా చెల్లించే అవకాశాన్ని కల్పిస్తున్నామని కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వార్డు సచివాలయం పరిపాలన కార్యదర్శులంతా ఆదివారం పన్నుల చెల్లింపు దారులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

కేలెండర్ ఆవిష్కరణ

రాజానగరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాజానగరం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న కేలెండర్‌ను ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం శనివారం రాజమహేంద్రవరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు మండవిల్లి వెంకన్నబాబు, సెక్రటరీ గ్రంధి రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు గ్రంధి నానబ్బులు, రాజానగరం అధ్యక్షుడు సముద్రాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 19లోగా క్వారీ గోతుల్లో నీటిని తొలగించాలి

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): క్వారీ గోతుల్లో నీటిని వచ్చేనెల 19లోగా తొలగించాలని, లేకుంటే అక్కడే నిరసన దీక్ష చేస్తానని మాజీస్థాయి సంఘం చైర్మన్ బర్రే కొండబాబు అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్వారీ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారని అధికారుల సమక్షంలో వారు గోతులు పూడ్చుతామని చెబుతున్నారే కాని ఆ తర్వాత దాని ఊసెత్తడం లేదన్నారు. కొంత కాలంగా అధికారులకు సమస్యను విన్నవిస్తూనే వుండగా అదే గోతుల్లో పలువురు ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈసారైనా సమస్యను పరిష్కరించకపోతే అక్కడే నిరసన చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, బూర్తి సత్యనారాయణ, మారు జగదీష్, వసంత తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

దివాన్‌చెరువు, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు అన్నారు. దివాన్‌చెరువులో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గంలో తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. పార్లమెంటులో బీసీల కోసం బిల్లు ప్రవేశపెట్టాలని, బీసీలకు ఉద్యోగనియామకాలతో బాటు రాజకీయాలలోనూ 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు

అనపర్తి బీజేపీ అధ్యక్షుడిగా బులిరెడ్డి

అనపర్తి, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): బీజేపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా అనపర్తి మండల సంస్థాగత ఎన్నికలు శనివారం అనపర్తిలోని ఎన్డీయే కార్యాలయంలో నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు నర్సిపల్లి హారిక ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు జరిపారు. ప్రస్తుత అధ్యక్షుడు తాడి గంగిరెడ్డి నూతన అధ్యక్షునిగా ప్రతిపాదించడంతో బూత్ కమిటీ ప్రతినిధులు, నాయకులు ఆమోదించారు. ప్రతినిధిగా ఇప్పటి వరకు మండల అధ్యక్షుడిగా సేవలందించిన తాడి గంగిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బులిరెడ్డి, ప్రతినిధిగా ఎన్నికైన గంగిరెడ్డిలకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రతినిధి హారిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శివరామ కృష్ణంరాజు, బీజేపీ నాయకులు టి.సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ చైతన్యంతోనే ప్రత్యామ్నాయ ప్రభుత్వం



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కందుకూరి వీరేశలింగం స్ఫూర్తితో విశాల ప్రతిఘటన పోరాటాలకు ప్రజలు సంసిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండు సెంటర్లో నిర్వహించిన సీపీఎం జిల్లా మహాసభల్లో ఆయన మాట్లాడారు. సభకు జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షత వహించారు. సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశాల ప్రతిఘటన ఉద్యమాలకు రాజమహేంద్రి వేదిక కావాలి అని కోరారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంతెన సీతారాం మాట్లాడుతూ ఆరు నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజమహేంద్రవరం మున్సిపాల్టీకి ఎన్నికలు జరిగి పదేళ్లు గడిచిందని, తక్షణమే ఎన్నికలు జరిపించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుందరబాబు, వై.బేబీ రాణి, పి.తులసి, బి.పవన్, ఎస్.రాజా, సీనియర్ నాయకులు ఎస్ఎస్ మూర్తి, పోలిన వెంకటేశ్వరరావు, టీఎస్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

తప్పులతడకగా ఎస్సీ జనాభా సర్వే

ఎస్సీ నేతలు తాళ్ళూరి, చోళ్ళ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ జనాభా సర్వే తప్పులతడకగా ఉందని ఎస్సీ సంఘాల రాష్ట్ర నేతలు తాళ్ళూరి విజయకుమార్, చోళ్ళ రాజు ఆరోపించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్యకమిషన్ నియమించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సేకరించిన జాబితా ప్రాతిపదికగా తీసుకోవడం సరికాదన్నారు. ఈ జాబితా తప్పుల తడకగా ఉందన్నారు. సర్వే గడువు ఆరురోజులు సరిపోవని పొడిగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు గారా త్రినాద్, జనిపల్లి శ్రీనివాసరావు తదితరు లు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌ని ఎస్సీ నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు.



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు తాళ్ళూరి విజయకుమార్

మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారులు

కోరుకొండ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మామిడిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై ఉద్యానవన శాఖ అధికారిణి శనివారం నర్సాపురం గ్రామంలో రైతులతో మామిడి తోటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి పూత సమయంలో ఉన్నప్పుడు అదే పనిగా మందులు కొట్టడం మంచిది కాదన్నారు. రైతులు ఉద్యానవనశాఖ సూచనలు పాటించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గాదరాడ, బూరుగుపూడి నర్సాపురంలోని పలు మామిడితోటలను పరిశీలించారు. మామిడికి ప్రభుత్వం ఇస్తున్న ఇన్సూరెన్స్ కూడా రైతులు వినియోగించుకోవాలని రైతులను కోరారు.

కన్నుల పండువగా శ్రీనివాసుడి కల్యాణం

బిక్కవోలు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలు శనివారం ఐదో రోజుకు చేరాయి. ఈసందర్భంగా స్వామి, అమ్మవార్లకు ఉదయం సుప్రభాత సేవ, వసంతోత్సవం నిర్వహించి ఆపై స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించి కన్నుల పండువగా కల్యాణం నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామి, అమ్మవార్లను కల్కి వాహనంలో వుంచి మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు.

టెండర్ కమ్-బహిరంగ వేలం ప్రకటన

రాజమహేంద్రవరం పట్టణం, కోటిలింగాలపేటలో వేంచేసియున్న శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి మరియు శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో గల సుమారు 35 కొబ్బరి చెట్లకు ది.10-01-2025 శుక్రవారం ఉదయం గం.11.00లకు 3సంవత్సరాల కాలపరిమితికి గాను దేవదాయధర్మదాయశాఖ అధికారుల సమక్షములో టెండర్ కమ్ బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు రూ.10,000/-లు ధరావత్తు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. పాట షరతులు గాని మరియు మిగిలిన వివరములు గాని కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకోనవలెను.

ది.28-12-2024 కార్యానిర్వహణాధికారిణి







పరశురాముడిగా..

రాక్షసి వధ చేస్తున్నట్టుగా చిన్నారుల ప్రదర్శన



చిన్నారుల క్రియోత్సాహం!



ఎంట్రీ వద్ద పేర్లు నమోదు

చిన్నారులా మజాకానా.. అలరించారు.. ఆకట్టుకున్నారు.. చూపరులకు కనువిందు చేశారు.. ఎవరికి వారు ఉత్సాహంగా ఉల్లాసంగా కనిపించారు.. ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు పోటీపడ్డారు. తమకు అప్పగించిన టాస్క్‌ను పూర్తి చేశారు.. శెహబాష్ అనిపించుకున్నారు.. కాకినాడ జేఎన్‌టీయూకేలో శనివారం జరిగిన 11వ రాష్ట్రస్థాయి క్రియ పండుగ ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది.. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 8,500 మంది విద్యార్థులు హాజరై సందడి చేశారు. - వివరాలు 6లో



భేతాళుడి గెటప్



శ్రీకృష్ణుడి చుట్టూ గోపికల వేషధారణల్లో సాంస్కృతిక ప్రదర్శన





సాగు..బాగు!

మరో 48 గంటల్లో 2024 చరిత్రలో కలిసిపోతోంది.. మళ్లీ కొత్త ఏడాదిలో కొంగొత్తగా అడుగుపెట్టబోతున్నాం.. మరి 2024 మిగిల్చిన జ్ఞాపకాలేంటి.. విషాదాలేంటి అని ఒకసారి చూస్తే.. వైసీపీ ఉన్నంత వరకూ ఒక లెక్క. కూటమి వచ్చిన తరువాత మరో లెక్క అనేలా ఉంది పరిస్థితి.. తూర్పు వ్యవసాయాధారిత జిల్లా.. ఇక్కడ ఆనందమైనా.. బాధయినా పంటతోనే ముడిపడి ఉంటుంది.. ఎందుకంటే జిల్లాలో వరి సాగు విస్తీర్ణమే అధికం.. ఆ సాగు బాగుగా ఉంటే ఆనందమే.. అయితే ఆరంభంలో మాత్రం వైసీపీ రైతులకు చుక్కలు చూపించింది. జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో బకాయిలు చెల్లించి అన్నదాతను ఆదుకుంది.. ఖరీఫ్ సీజన్‌లో అయితే 48 గంటల్లోనే ధాన్యం సొమ్ములు చెల్లించి శెహభాష్ అనిపించుకుంది.. కోనసీమ అంటే గుర్తొచ్చేది కొబ్బరి పంట.. ఈ ఏడాది కొబ్బరి కాయ రూ.18లు పలికి రికార్డు సృష్టించింది.. ఇక ఖోఖో అయితే వెయ్యి దాటేసింది.. పొగాకు బంగారంగా మారిపోయింది.. నిమ్మకాయ సీజన్‌తో సంబంధం లేకుండా ధర నిలకడగా ఉండిపోయింది. మొత్తంగా చూస్తే ఈ ఏడాది రైతులకు కలిసొచ్చింది..

- (అమలాపురం/రాజమహేంద్రవరం, ఆంధ్రజ్యోతి)

ఈ ఏడాది వ్యవసాయం ఉగాది పచ్చడిలా ఉంది..అంతగా నష్టాలు లేవు.. అలాగని లాభాలు లేవు.. కాస్త తీపి.. కాస్త చేదు.. కాస్త కారం.. ఇలా షడ్రుచులు కనిపించాయి.సాగు బాగుందా అంటే బాగుంది అంతే. గతేడాదికంటే కాస్త బెటర్ అని ఖచ్చి తంగా చెప్పవచ్చు.ఎందుకంటే ఈ ఏడాది వరి వర్రీ తీరి పోయింది.ప్రభుత్వం మారిందో లేదో.. అలా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన 48 గంటల్లోనే సొమ్ములు జమయ్యాయి..రబీ సీజన్ డబ్బులైతే ఇంకా పడ్డా యో లేవో కూడా తెలియదు.ఎందుకంటే ఆ సీజన్ జగన్ ప్రభుత్వంలో అన్నదాతలు పంట డబ్బులకు అష్టకష్టాలు పడ్డారు.ఇక నిమ్మ,కొబ్బరి, పొగాకు, మొక్కజొన్న తదితర ప్రధాన పంటలైతే దిగుబడి తగ్గడంతో ధరలు అమాంతం పెరిగిపోయాయి. దీంతో రైతు కాస్త ఊపిరి పీల్చుకున్నాడు.

2.42 లక్షల హెక్టార్లలో సాగు..

ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు రైతులను వెంటాడినా రైతులు గట్టెక్కారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సాగువిస్తీర్ణం 2.42 లక్షల హెక్టార్లు ఉంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో గత వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం విధించిన సవాలక్ష నిబంధనల మధ్య ధాన్యం విక్రయాలు చేపట్టినా రైతులకు ధాన్యం బకాయిలను సకాలంలో చెల్లించలేదు. దీంతో రైతులు ఉద్యమ బాట పట్టారు.మేలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో వైసీపీ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో చెల్లించి ఆదుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆ తరువాత చంద్రబాబు ప్రభుత్వంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ధాన్యాన్ని సివిల్ సప్లయిస్‌కు విక్రయించిన రైతులకు 48 గంటల్లోనే బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ కావడంతో అన్నదాతల ఆనందానికి అవధుల్లేవు. ధాన్యానికి క్వింటాకు రూ.117 మద్దతు ధర కేంద్రం పెంచింది.

కొబ్బరి ధర రికార్డు



ఇతర రాష్ట్రాల్లో కొబ్బరి దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండడంతో కొబ్బరి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి.ఈ ఏడాది ప్రారంభంలో వెయ్యి కొబ్బరి కా యల ధర రూ.8 వేలు ఉంది. మార్చి నెలలో కోనసీమ ప్రాంతం అంబాజీపేటలో నాఫెడ్ కేంద్రాన్ని ప్రారంభించడంతో కొబ్బరి మార్కెట్ పుంజుకుంది. అప్పటి నుంచి పచ్చికొబ్బరికాయ రూ.10 నుంచి రూ.18 వరకూ గరిష్ఠంగా పెరిగింది. కార్తీకమాసం తరువాత కొబ్బరి కాయ రూ.12లకు పడిపోయింది. గత రెండు రోజుల నుంచి పచ్చికొబ్బరికాయల ధర రూ.15ల వద్ద కొనసాగుతుంది.2025 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించింది.


ముంచెత్తిన..ఏలేరు

ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతను వదల్లేదు. వరదలు, భారీ వర్షాలు, తుఫాన్ల వంటి విపత్తుల వల్ల పంటలను నష్టపోయారు. వరితో పాటు వివిధ రకాల ఉద్యాన, మెట్ట పంటలకు నష్టం వాటిల్లింది. సెప్టెంబరులో సంభవించిన ఏలేరు అకాల వరద వల్ల కాకినాడ జిల్లాలో 14 మండలాల్లో 14,425 హెక్టార్లలో రూ.36 కోట్లు విలువైన పంటలకు నష్టం వాటిల్లింది. సుమారు 26 వేల మంది రైతులకు నష్టం సంభవించింది. అక్టోబరులో అకాల వర్షాలతో కాకినాడ జిల్లాలో 110 హెక్టార్లు, డిసెంబరులో వచ్చిన ఫెంగల్ తుఫాన్ వల్ల 65 హెకార్లలో పంటలకు నష్టం వాటిల్లింది. కోనసీమ జిల్లాలో 538 హెక్టార్లలో వరి పంట ముంపు బారిన పడింది. 1926 హెక్టార్లలో ఉద్యానపంటలకు నష్టం కలిగింది. ఆగస్టులో సంభవించిన గోదావరి వరదల వల్ల కోనసీమ జిల్లాకు నష్టం కలిగింది.తూర్పుగోదావరి జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉంది.



పెద్దాపురంలో ఏలేరు కాలువ ఉధృతి పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు (ఫైల్)

నిమ్మ పంట పండింది!



దేవరపల్లి/రాజానగరం : నిమ్మకాయలు ధరలు ఈ ఏడాది ఆరం భం నుంచి తగ్గే దేలే అన్నట్టు రైతులకు కాసులు కురిపిం చాయి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు కిలో ధర రూ.24 నుంచి రూ.45లకు ఎగబాకింది.మార్చి, ఏప్రిల్,మేలో కిలో రూ.55 - రూ.60 వరకు పెరు గు తూ వచ్చింది. జూన్, జూలై కిలో రూ.20 - రూ.35 వరకు కొంత వరకు తగ్గింది. ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు రూ.30 - రూ.45 వరకు ధర నిలకడగా ఉంది. వర్షా కాలంలో అధిక వర్షపాతం వల్ల దిగుబడి తగ్గింది.ఈ ఏడాది సీజన్ అన్ సీజన్ అనే తేడా లేకుండా అన్ని రోజుల్లోనూ ధర పలికింది.



కోకో.. పరుగే..పరుగు

పెరవలి/సామర్లకోట : ఈ ఏడాది కోకో గింజల ధర కేక పెట్టింది.గతంలో ఎన్నడూ లేని విధంగా క్రమ క్రమంగా రేటు పెరుగుతూ ఒక వెయ్యి 50 రూపాయలు గింజల రేటు పెరగడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. గతే డాది కేజీ గింజల ధర రూ.240 మాత్రమే పలికింది. సుమారు పదేళ్ల కిందట కేజీ గింజల ధర వంద రూపాయల్లోపు మాత్రమే ఉండేది. ఆ రేటు క్రమ క్రమంగా పెరుగుతూ గతేడాది అధిక ధర రూ.240 పలికింది.ఈ సంవత్సరం రూ.300 నుంచి రూ.800ల వరకూ అత్యధిక ధర రూ.1050 పలకడంలో ఎక్కువ మంది రైతుల కోకో వైపు మొగ్గు చూపుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 58 వేల ఎకరాల్లో పామాయిల్ సాగవుతుంది. పామాయిల్ టన్నుకు రూ.20,245 చొప్పున ధర చెల్లిస్తుండడంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

- అన్నదాతకు కలిసొచ్చిన కాలం
- కూటమి రాకతో తీరిన వర్రీ
- ఉద్యాన పంటల ధరల రికార్డు
- అడపాదడపా తుఫాన్‌లు
- ముంచెత్తిన ఏలేరు



పొగాకు..బంగారం

గోపాలపురం : ఈ ఏడాది పొగాకు బంగారమైంది. పొగాకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కిలో పొగాకు రికార్డు ధర పలికింది.గతంలో కిలో పొగాకు ధర రూ.200లు పలికితే చాలనుకునే రైతులు ఈ ఏడాది కిలో రూ.400లు ధర పలకడంతో ఎగిరి గంతేశారు. దీంతో పొగాకు సాగు విస్తీర్ణం రెట్టింపయ్యింది. గ్రేడ్ -1 పొగాకు క్వింటా ధర రూ.40 వేలు పలకడంతో 2024 రైతులకు తీపి జ్ఞాపకంగా మిగిలింది.

జీడిపప్పు అధరహో

నల్లజర్ల : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో జీడిమామిడి సాగు ఎక్కువ విస్తీర్ణంలో ఉంది.జీడిమామిడి దిగుబడి తగ్గి డిమాండ్ ఎక్కువ ఉండడంతో ధరలు పెరిగాయి.రైతుల వద్ద నుంచి జీడిగింజల సేకరణ పూర్తయ్యాక జీడిపప్పు రేటు పెరగడం కొసమెరుపు.జీడిపప్పు ధర మార్చి నెలలో కిలో రూ.550 ఉండగా అక్టోబరు నెలలో ఏకంగా కిలో రూ.800 చేరింది. నవంబరు నెలలో కిలో రూ20 తగ్గి ప్రస్తుతం కిలో రూ.780 వద్ద స్థిరపడింది. జిల్లాలో సాగు విస్తీర్ణం ఉన్నా ధరలు మాత్రం ఆకాశం వైపే చూస్తున్నాయి.

స్వామికి అన్నాభిషేకం..



దేవరపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసం సందర్భంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నాభిషేకం చేశారు. స్వామి రూపులో పులిహోర.. స్వీట్లు.. తదితర రకాలు అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గోవింద గోవిందా అంటూ భక్తులు కొలిచారు. స్వామివారికి ఆలయ అర్చకుడు కేశవాచార్యులు, దుర్గాప్రసాద్ ఆచార్యులు తిరుప్పావడ సేవ నిర్వహించారు.శనిత్రయోదశి కావడంతో శనివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామి దర్శనానికి తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
H.O : విశాఖపట్నం, RO : పాలకొల్లు, రాజమండ్రి బ్రాంచ్,
తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 0883-2426222

స్వాధీనత ప్రకటన [Rule 8(1)] (స్థిరాస్తి కొరకు) APPENDIX IV

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద **కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లో రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.31.07.2024 నాటికి రూ.5,90,590/- (అక్షరాల ఐదు లక్షల తొంభై వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తేది.01.08.2024** నుండి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : 1) **శ్రీమతి గుమ్మడి ఆదిలక్ష్మి, భర్త. గుమ్మడి త్రిమూర్తులు**, డి.నెం. 122-3-593, మిలటరీ కాలనీ, కాతేరు, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పు గోదావరి జిల్లా-533105. 2) **శ్రీ గుమ్మడి రామకృష్ణ, తండ్రి. గుమ్మడి త్రిమూర్తులు**, డి.నెం. 122-3-593, మిలటరీ కాలనీ, కాతేరు, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పు గోదావరి జిల్లా-533105. తనఖాదారు'లు / హామీదారు'లు : 3) **శ్రీ రెడ్డి రామ్ కుమార్, తండ్రి. సూర్య రావు**, డి.నెం.18-11-3/2, రామచంద్ర రావు పేట, రాజమండ్రి అర్బన్, తూర్పు గోదావరి జిల్లా-533101. 4) **శ్రీ గూబల కోటయ్య, తండ్రి. వెంకట రావు**, డి.నెం.20-1-8, రామచంద్ర రావు పేట, రాజమండ్రి అర్బన్, తూర్పు గోదావరి జిల్లా-533101 వార్లను కోరుతూ **తేది.17.10.2024 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.23.12.2024** న దిగువ వివరించిన ఆస్తిపై స్వాధీనత తీసుకొన్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.31.07.2024 నాటికి రూ.5,90,590/- (అక్షరాల ఐదు లక్షల తొంభై వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తేది.01.08.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) **కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

(ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 (8) లోని నిబంధనలు గమనించవలెను)

స్థిరాస్తి వివరములు

ఆస్తి యజమాని పేరు : శ్రీమతి గుమ్మడి ఆదిలక్ష్మి, భర్త. గుమ్మడి త్రిమూర్తులు.

షెడ్యూల్ : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, కాతేరు గ్రామం యొక్క ఆర్.ఎస్.నెం.243/1 లోని లే-అవుట్ యొక్క ప్లాట్ నెం.30 ప్రకారం విస్తీర్ణం 136 చ॥గ॥లులోని దక్షిణం వైపున విస్తీర్ణం 71.10 చ॥గ॥లులోని డి.నెం.122-3-593 తో గ్రౌండ్ & 1వ అంతస్తులతో ఉన్న ఆర్‌సిసి రూఫ్ భవనం. హద్దులు : **తూర్పు** : ఎస్. లక్ష్మి గారికి చెందిన ప్లాట్ నెం.37 తో ఉన్న ఇల్లు - 17.9 అ॥లు, **దక్షిణం** : ఎస్. రాజు గారికి చెందిన ప్లాట్ నెం.31 తో ఉన్న ఇల్లు - 36.8 అ॥లు, **పడమర** : రోడ్డు - 17.2 అ॥లు, **ఉత్తరం** : అదే ప్లాట్‌లోని పంపాన సరస్వతి గారికి చెందిన మిగిలిన ఆస్తి - 36.8 అ॥లు.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 71.10 చ॥గ॥లులోని భవనం ఎలక్ట్రికల్ సర్వీస్, అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు.

సం/- అధీకృత అధికారి
కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
రాజమండ్రి బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా

తేది : 23.12.2024
స్థలం : రాజమండ్రి



కొవ్వూరు జగనన్న కాలనీ పరిశీలనలో కలెక్టర్ ప్రశాంతి

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

కొవ్వూరు జగనన్న కాలనీలో కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్ర జ్యోతి) : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. కొవ్వూరు జగనన్నకాలనీ లేఅవుట్ 2లో ఇంటి నిర్మాణాలు, మౌలిక సదుపాయాలను శనివారం పరిశీలించి మాట్లాడారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక చేయూతను ఇవ్వడంతో పాటు డ్వాక్రా మహిళలకు అదనపు రుణాలు అందిస్తుందన్నారు. ఆమె వెంట కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ, కెఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రేపు అమరావతిలో రెవెన్యూ సదస్సు

రాజమహేంద్రవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) :రెవెన్యూ విభాగంలో పౌరసేవల ప్రగతిపై సోమవారం అమరావతిలో జరిగే రెవెన్యూ ప్రాంతీయ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తారని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జేసీ ఎస్.చిన్నరాముడు,డీఆర్వో టి. సీతారామ మూర్తి, కలెక్టరేట్ ఏవో ఎం.ఆలీలతో సమీక్షించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ప్రజాప్రతిని ధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీలను పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సీఎం,డిప్యూటీసీఎం,మంత్రులు, ఉన్నత స్థాయి అధికారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలన్నారు.

పండ్ల తోటల సాగు పెంచుతాం 7

SANTOOR
సంతూర్
ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN

తూర్పుగోదావరి జిల్లా ముగ్గుల పోటీల స్పాన్సర్



శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) గారు
రాజమండ్రి సిటీ శాసనసభ్యులు
భవాని చారిటబుల్ ట్రస్ట్
రాజమహేంద్రవరం

అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి.
రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.

ముగ్గుల పోటీలు జరిగే ప్రదేశం:
శ్రీ షిర్డీసాయి విద్యానికేతన్
ఆల్ బ్యాంక్ కాలనీ, నియర్ మోరంపూడి జంక్షన్
కాంటాక్ట్ నెం: 9985411248

పోటీలు జరిగే తేదీ: జనవరి 4 (శనివారం)
సమయం: ఉ. 10గంటల నుంచి

మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-

యవ్వనపు చర్మ రహస్యం



నిబంధనలు - ■ మహిళలు మాత్రమే పాల్గొనాలి ■ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి ■ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి ■ ముగ్గు, రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి ■ ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు.

Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా
ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా
క్రాఫ్ట్ వారి
పెర్‌ఫెక్ట్

ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రొరదోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.

✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రీయ వ్యవసాయం
✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి
✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ

B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు.
ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.

ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148



కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

పండుగల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రికార్డులు తనిఖీచేస్తున్న డీఎస్పీ దేవకుమార్

కొవ్వూరు పోలీసుస్టేషన్ తనిఖీలో డీఎస్పీ దేవకుమార్

కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పండుగల సీజన్‌లో దొంగతనాలు జరిగే ప్రమాద మున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ జి.దేవకుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగాశనివారం కొవ్వూరు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ పోలీసు సిబ్బంది, వార్డు సచివాలయ జీఎస్‌ఎంకె లతో మాట్లాడామన్నారు. డిసెంబరు 31 రాత్రి, న్యూయర్ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదివారం డివిజన్ స్థాయిలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. మద్యం తాగి సైలెన్సర్‌లు తీసి రోడ్లపై తిరిగితే చర్యలు తప్పవన్నారు. పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎవరైనా ఇంటికి తాళాలు పెట్టి ఊరు వెళితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బంగారం వంటి విలువైన వస్తువులను బ్యాంకుల్లో భద్రపర్చుకోవాలని డీఎస్పీ దేవకుమార్ చెప్పారు. కార్యక్రమంలో సీఐ పి.విశ్వం, సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీసర్వే అంతా తప్పుడు తడక

సరిచేయాలంటూ రెవెన్యూ సదస్సులో కురుకూరు రైతుల వినతి



కురుకూరులో సమస్యలు తెలుసుకుంటున్న తహశీల్దార్ రాజ్యలక్ష్మి

దేవరపల్లి, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): కురుకూరులో గత ప్రభుత్వ హయాంలో రీసర్వేలో అన్ని తప్పుడు తడకలుగా జరిగాయని వాటిని సరి చేయాలని తహశీల్దార్‌కు రైతులు వినతి పత్రం అందజేసినట్టు రైతులు యలమాటి భాస్కరరావు, మల్లెల వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కురుకూరులో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సదస్సులో 143 మంది అర్జీలు సమర్పించారని, వాటిలో ప్రధానంగా రైతుల భూమి రీసర్వేలో తేడాలున్నాయని 131 మంది అర్జీలు అందించారని, ఆర్‌వోఆర్ 8, సబ్‌డివిజన్ 2, ల్యాండ్ గ్రాబింగ్‌కు 2 అర్జీలు వచ్చినట్టు ఆమె తెలిపారు. భూములు రీసర్వే చేసి వెంటనే రైతుల సమస్యలు పరిష్కస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వీఆర్వోలు పాల్గొన్నారు.

కొవ్వూరు: కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తు గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతుల నుంచి అక్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోశాల నాగార్జున, ఆర్‌ఐ బి.విశ్వేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాలి: ఎంపీడీవో



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

నిడదవోలు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కౌమర దశలో ఉన్న బాలబాలికలు ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాలని ఎంపీడీవో డి.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం నిడదవోలు మండలం సమిశ్రగూడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర వికాసం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆడపిల్లలకు చిన్న వయస్సులో పెళ్లి చేయడం వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజ్‌కుమార్, పలుశాఖల అధికార్లు పాల్గొన్నారు.

ముసుళ్లకుంటలో గర్భిణులకు ఆకు కూరల పంపిణీ



ముసుళ్లకుంటలో పెంచిన ఆకు కూరలు

నల్లజర్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముసుళ్లకుంట గ్రామంలో గర్భిణులు, బాలింతలకు ఆకు కూరలు పంపిణీ చేసినట్టు సర్పంచ్ నందమూరి శారదదేవి పేర్కొన్నారు. శనివారం గ్రామంలో తాను కేటాయించిన 10సెంట్ల స్థలంలో అంగన్‌వాడీ సిబ్బంది ఆకు కూరలు పెంచారని వాటిని సీడీపీవో నాగలక్ష్మి సమక్షంలో గర్భిణులు, బాలింతలకు అందజేసినట్టు చెప్పారు. అనంతరం అంగన్‌వాడీలో ఉండే చిన్నారులకు ఆకు కూరలతో భోజనం వండినట్లు పేర్కొన్నారు. పేరటిలో పెంచిన ఆకు కూరల వల్ల గర్భిణులు, బాలింతలకు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నందమూరి రామకృష్ణ, ఏసీడీపీవో పద్మావతి, సూపర్‌వైజర్లు హారతి, వెంకటలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు

ఏసుక్రీస్తు జననం..మానవాళికి పర్వదినం



శింగరాజుపాలెంలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ హోం మంత్రి వనిత

నల్లజర్ల, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు జననం సర్వ మానవాళికి పర్వదినమని మాజీ హోం మంత్రి తానేటి వనిత అన్నారు. శింగరాజుపాలెంలో బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వాసం, ప్రేమ, కరుణ, దయ, నిరీక్షణ అనే సందేశాలతో లోకానికి కొత్త మార్గాన్ని క్రీస్తు ఏసు చూపించారన్నారు. చిన్నారులు వేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పల వాసుబాబు, వైసీపీ మండలాధ్యక్షుడు వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, పాముల నరసయ్య, ఎంపీటీసీ వామిశెట్టి పావనీకుమారి, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

కరెంట్ మంటలు

విద్యుత్ అదనపు భారాలకు జగనే కారకుడని కూటమి ఎమ్మెల్యేల గళం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ మంటలు ఆరడం లేదు. చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు శుక్రవారం ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. అయితే చార్జీల పెంపునకు కారణం వైసీపీ ప్రభుత్వ హయాంలో చార్జీలు పెంచి ఇప్పుడు ధర్నాలు చేయడంపై కూటమి నాయకులు గళమెత్తారు. నాడు విద్యుత్‌పై అదనపు భారాలు మోపి ఇప్పుడు ప్రజల ముందుకు ఎలా వస్తారని నిలదీశారు.

జగనే కారకుడు: ఎమ్మెల్యే గోరంట్ల



విద్యుత్ అదనపు భారాలకు జగనే కారకుడని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆరోపించారు. రాజమహేంద్రవరం లో తన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. నాశిరకం బొగ్గుకొని ఉత్పత్తి పడిపోతే అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేశాడని.. దాని ప్రభావంతోనే అదనపు చార్జీలతో భారాలు మోపాడని అన్నారు. పదిన్నర లక్షల కోట్లు అప్పు తెచ్చి ఏమి చేశావో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కరెంట్ చార్జీలు పెరగడానికి జగనే కారణమన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల పరిశ్రమలు మూతపడ్డాయన్నారు.ఈ రోజు పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

విద్యుత్ రంగం నాశనం: ఎమ్మెల్యే వాసు



రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వనాశం చేసింది నువ్వు కాదా జగన్ అని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద 'ఆంధ్రజ్యోతి'లో మాట్లాడారు.జగన్ అవినీతి, బంధుప్రీతి, వనరుల దోపిడీ వల్ల రాష్ట్రం ఈ రోజు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు.ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారాలు మోపాడని ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల తక్కువ రేటుకు వచ్చే 7 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తిని కోల్పోయామన్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జరిగిందన్నారు. జెన్‌కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే కారణమన్నారు. కమీషన్ల కోసం విద్యుత్ కొరతను చూపించి అధిక ధరకు కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చిందన్నారు. చార్జీలు అతనే పెంచి ఏమీ ఎరుగునట్టు ధర్నాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. విద్యుత్ రంగాన్ని చంద్రబాబు బలోపేతం చేస్తున్నారని.. భవిష్యత్‌లో ప్రజలపై విద్యుత్ భారాలు ఉండవన్నారు.

జగన్ నిర్వాకమే: ఆదిరెడ్డి



విద్యుత్ ట్రూఅప్ చార్జీల విధింపు జగన్ నిర్వాకమే అనేది ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఓ ప్రకటనలో అన్నారు. తన చేతకానితనంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్.. విద్యుత్ వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేవాడన్నారు. అయితే అనుభవజ్ఞులైన తమ నాయకుడు చంద్రబాబు చాకచక్యంతో సోలార్, పవన విద్యుత్‌లకు ప్రాధాన్యమిస్తున్నారని, ధర్మల్‌విద్యుల్ ప్లాంట్‌లను గాడిలో పెడుతున్నారని చెప్పారు. ప్రతి రంగంలోను కోట్లాది రూపాయలు దోచేసిన జగన్ అండ్‌కో విద్యుత్ రంగంలోను భారీ దోపిడీకి పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6నెలల కాలంలో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని జగన్ చేసిన తప్పులను సరిచేసుకుంటూ వస్తున్నారని ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తారని ఈ దగాకోరుల మాటలు వినోద్దని ఆదిరెడ్డి చెప్పారు.

ఆ పాపం జగన్‌దే: ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌దేనని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో అన్నారు. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి, ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ వనరులు ఉన్న రాష్ట్రంలో నేటి పరిస్థితికి ముమ్మాటికి జగన్‌రెడ్డి అవినీతి, కక్ష సాధింపు విధానాలే కారణమన్నారు. గత ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపారన్నారు. జగన్ ప్రభుత్వంలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు వంటి విద్యుత్ పరికరాలు అధికరేట్లకు కొనుగోలు చేయడంతో వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. సెకి ఒప్పందం వలన విద్యుత్ సంస్థలకు సంవత్సరానికి రూ.3850 కోట్లు, 30 సంవత్సరాలకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాలు మోపారన్నారు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే అన్నారు.

శ్రీనివాసుని కల్యాణం

బిక్కవోలు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలు శనివారం ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ఉదయం సుప్రభాత సేవ, వసంతోత్సవం నిర్వహించి ఆపై స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించి కన్నుల పండువగా కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిడదవోలు పట్టణాభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

- రూ.99 కోట్లతో అఖండ గోదావరి పరివాహక ప్రాంతం సుందరీకరణకు ప్రణాళికలు
- పర్యాటక శాఖా మంత్రి దుర్గేష్
- నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నిడదవోలు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రుడా నిధులతో నిడదవోలును ప్రత్యేక పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలులోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆయన ఎక్స్ అఫీషియో సభ్యుడిగా విచ్చేసి మాట్లాడారు. రానున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం, కొవ్వూరుతో పాటు నిడదవోలుకు నిధులు మంజూరు చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక రంగంగా అఖండ గోదావరి గండికోట ప్రాంతాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయనున్నామని, కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యేక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పర్యాటకరంగ అభివృద్ధిలో భాగంగా అఖండ గోదావరి ప్రాజెక్ట్, టెంపుల్ టూరిజంలో భాగంగా కోట సత్తెమ్మ తల్లి దేవాలయాన్ని కలుపుతు టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రూ.99 కోట్లతో అఖండ గోదావరి పరివాహక ప్రాంతం, హేవలాక్ బ్రిడ్జి సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నిడదవోలులో మధ్యలోనే నిలిచిపోయిన క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ మాట్లాడుతూ నిడదవోలులో రూ.102 కోట్లతో పలు అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉండగా కొన్నికొన్ని ప్రారంభం కావలసి ఉన్నాయన్నారు. అనంతరం అజెండాలోని పలు అంశాలపై అధికార పక్ష, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, వివిధ శాఖల అధికార్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పాలక వర్గానికి విలువివ్వడం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్‌పర్సన్ మన్నె పద్మ

- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మ
- పట్టణంలో పీవీసీ పైపులైను స్థానంలో హెచ్‌డీపీఈ పైపులైన్
- కమిషనర్ నాగేంద్ర
- కొవ్వూరు కౌన్సిల్ సమావేశం

కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ సిబ్బంది పాలక వర్గానికి విలువ ఇవ్వడం లేదని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మన్నె పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వైస్ చైర్మన్ పద్మ మాట్లాడుతూ సంవత్సర కాలం గా మున్సిపాల్టీలో చేపట్టిన అభివృద్ధి పనుల జాబితా ఇవ్వాలని ఏఈని అడగగా ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. వార్డుల్లో మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఏ అభివృద్ధి పనులు చేపట్టినా సంబంధిత వార్డు కౌన్సిలర్‌కు ముందుగా సమాచారం అందించాలన్నారు. కంటమణి రమేష్, మద్దిపట్ల సాయిగీత, కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి వెంకట్ మాట్లాడుతూ కొవ్వూరులో వెట్ మిక్స్‌తో రహదారి నిర్మాణం సరైందికాదన్నారు. పట్టణంలో ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలు ఏర్పాటుచేసిన ఈఈఎస్‌ఎల్ సంస్థకు బకాయి ఉన్న రూ.19,59,130 జనరల్ ఫండ్ నుంచి చెల్లించడానికి వీలులేదని, మరి ఏ ఇతర గ్రాంటులు నుం చైనా చెల్లించాలన్నారు. పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఈఈఎస్‌ఎల్ సంస్థ ఎల్‌ఈడీ విద్యుత్ దీపాల నిర్వహణ చేపట్టలేదన్నారు.వార్డుల్లో చిన్నపాటి అభివృద్ధి పనులు చేపట్టాలంటే నిధులు లేవంటున్నారని, అటువంటిది ఇంత పెద్దమొత్తం ఎలా చెల్లిస్తారన్నారు. కమిషనర్ టి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్, పారిశుధ్యానికి సంబంధించిన బిల్లులు సాధారణ నిధుల నుంచి చెల్లించాలన్నారు. పట్టణంలో పీవీసీ పైపులైను స్థానంలో హెచ్‌డీపీఈ పైపులైన్ వేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.చైర్‌పర్సన్ రత్నకుమారి మాట్లాడుతూ నందమూరు రోడ్‌లో లేఅవుట్‌ల వద్ద వర్షాకాలంలో మురుగునీరు పారేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ కాలువపై వేసిన తూరలు తొలగించి కల్వర్టులు నిర్మాణం చేపట్టాలని లేఅవుట్ యజమానులకు సూచించామన్నారు. పట్టణంలో 23 ప్రాంతాల్లో రోడ్లు వెడల్పు చేయడానికి ప్రతిపాదనల పూర్తి వివరాలు పొందుపర్చకపోవడంతో వాయిదా వేశారు. సమావేశంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారా లీగల్ వలంటీర్లతో సమస్యల పరిష్కారం సులభం

అదనపు జిల్లా జడ్జి అనురాధ



సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

కొవ్వూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను తేలికగా పరిష్కరించడానికి పారా లీగల్ వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనూరాధ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వూరు 1వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు హాలులో పారా లీగల్ వలంటీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా జడ్జి అనూరాధ మాట్లాడుతూ న్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు, న్యాయ వ్యవస్థకు వారధిగా వలంటీర్లు పని చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, జేబీటీఎస్ దేవి తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

తాళ్లపూడి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడిలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. శిబిరాన్ని సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్దనరావు ప్రారంభించారు. రాజమహేంద్రవరానికి చెందిన జీఎస్‌ఎల్ హాస్పిటల్ సహకారంతో 30 మంది డాక్టర్లతో వైద్య పరీక్షలు ఉచితంగా పరీక్షలు నిర్వహించారని, సుమారు 1000 మంది ఈ శిబిరానికి హాజరైనట్టు సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దేవంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

తాళ్లపూడి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దేవం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం ఏఎస్‌వో జోడాల వెంకటేశ్వరరావు దంపతులు మోడల్ పేపర్లు, స్టడీ మెటీరియల్ అందించారు. కార్యక్రమంలో అన్ని పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేంద్ర, జోడాల రమాదేవి, జామి సత్యనారాయణ, శ్రీనివాస్,శాంతికుమారి పాల్గొన్నారు.

కులగణన సర్వేలో తప్పులను సరిజేయాలి

తాళ్లపూడి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేద్దేవం గ్రామంలో కుల గణన సర్వేను పరిశీలన కార్యక్రమాన్ని కార్యదర్శి సాంబమూర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సర్వేను పరిశీలించి 18 పేర్లు తప్పుగా నమోదు చేశారని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సరిచేయాలని కోరారు. కార్యక్రమంలో విజయభాస్కర్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

నిడదవోలు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు మేడవరపు భద్రందొర అన్నారు. శనివారం నిడదవోలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ పాలనలో సాంకేతిక విప్లవం ఊపందుకుందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని కల్పించిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, కారింకి వెంకటేశ్వరరావు, ఖాశీమ్, జిలానీ, భావన తదితర్లు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం



చాగల్లు క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ రమామణి

చాగల్లు, డిశంబరు 28 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి వాటికి అధిక ప్రాధాన్యమివ్వాలని మాజీ ఎంపీపీ కోడూరి రమామణి అన్నారు. శనివారం చాగల్లులో ఎన్‌టీఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. వచ్చే నెల 8వ తేదీ వరకు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నెలటూరు సర్పంచ్ యడ్లపల్లి ఉమారజని, టీడీపీ నాయకులు రకారావు, కోడూరి ప్రసాద్, ఆయా టీమ్‌ల జట్టు సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు

దేవరపల్లి, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనూర్మాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి తిరుప్పావాడ సేవ నిర్వహించారు. శనివారం శనిత్రయోదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కేశవాచార్యులు, దుర్గాప్రసాద్ ఆచార్యులు, తిరుప్పావాడ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అస్సాగో బాధితుల అఖిలపక్ష భేటీ భగ్నం



అస్సాగో బాధితులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

కోరుకొండ పోలీస్‌స్టేషన్‌కు బాధితుల తరలింపు

గోకవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో అస్సాగో ఇథనాల్ కంపెనీ బాధితులు, యాజమాన్యం మధ్య రోజూ ఏదొక రూపంలో వార్ కొనసాగుతూనే ఉంది. మరోపక్క పోలీసుల నుంచి కూడా బాధితులు ప్రతిఘటన ఎదుర్కోవడం తప్పడం లేదు. అస్సాగో పరిశ్రమ నుంచి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉన్నతాధికారులకు వివరించినప్పటికీ ఫలితం లేకపోవడంతో అఖిలపక్ష సమావేశానికి బాధితులు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం గ్రామంలోని రామాలయం సెంటర్ వద్ద సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సమావేశ స్థలం వద్దకు చేరుకుని సమావేశ నిర్వహణకు అనుమతి లేదంటూ బాధితులతో వాదించారు. తరువాత బాధితులను కోరుకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో గ్రామంలోకి వచ్చిన సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్య చంద్రను గ్రామం నుంచి వెనక్కి పంపితేనే బాధితులను విడిచి పెడతామంటూ పోలీసులు హుకుం జారీ చేశారు. సమాచారం అందుకున్న సూర్యచంద్ర కోరుకొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితుల ఇబ్బందులను పోలీసులకు వివరించారు. సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని సీఐ సత్య కిషోర్, ఎస్‌ఐ పవన్‌కుమార్‌ను కోరారు. గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన పరిశ్రమను వదిలి బాధితులపై కేసులు నమోదు చేయడం దురదుష్టకరమన్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించినవారిలో చందాసి చినబాబు, బూలా అబ్బులు తదితరులున్నారు. గ్రామంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు భారీ ఎత్తున మోహరించారు.

భూవివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

చాగల్లు, డిశంబరు 28 (ఆంధ్రజ్యోతి): భూవివాదాలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదం చేస్తాయని తహశీల్దార్ ఎం.మెరికమ్మ అన్నారు. శనివారం నందిగంపాడులో జరిగిన రెవెన్యూ సదస్సులతో తహశీల్దార్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన 14 వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించే విధంగా తగిన కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఆర్‌ఐ కమాల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

రాజానగరం, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాజానగరంలో ఈ నెల 30న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్రప్రసాద్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ, ఎం/డి ఫార్మసీ, డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసిన 19-35 ఏళ్ల వయసున్న యువతీయువకులు రెజ్యూమ్‌తో పాటు విద్యార్హతల జిరాక్స్ కాపీలతో రాజానగరంలోని ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలన్నారు.

రాజకీయ చైతన్యంతోనే ప్రత్యామ్నాయ ప్రభుత్వం



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కందుకూరి వీరేశలింగం స్ఫూర్తితో విశాల ప్రతిఘటన పోరాటాలకు ప్రజలు సంసిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండు సెంటర్లో నిర్వహించిన సీపీఎం జిల్లా మహాసభల్లో ఆయన మాట్లాడారు. సభకు జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షత వహించారు. సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశాల ప్రతిఘటన ఉద్యమాలకు రాజమహేంద్రి వేదిక కావాలి అని కోరారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంతెన సీతారాం మాట్లాడుతూ ఆరు నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజమహేంద్రవరం మున్సిపాల్టీకి ఎన్నికలు జరిగి పదేళ్లు గడిచిందని, తక్షణమే ఎన్నికలు జరిపించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుందరబాబు, వై.బేబీ రాణి, పి.తులసి, బి.పవన్, ఎన్.రాజా, సీనియర్ నాయకులు ఎస్ఎస్ మూర్తి, పోలిన వెంకటేశ్వరరావు, టీఎస్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్

కోరుకొండ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సివిల్ సప్లయి శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు శనివారం తూర్పుగోదావరి జిల్లా మధురపూడి విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రమాదాల్లో బాధితులైన జనసేన క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేసేందుకు వచ్చిన మంత్రి నాదెండ్లకు మధురపూడి విమానాశ్రయం వద్ద పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వాగతం పలికారు. నాదెండ్లకు ఎమ్మెల్యే బత్తుల గజమాల వేసి సత్కరించారు. ధాన్యం బస్తాలతో నిండిన రెండెడ్ల బండి నమూనాను అందజేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే బత్తుల రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి, తోట పవన్‌కుమార్, జనసైనికులు, వీర మహిళలు ఉన్నారు.